

కాబినెట్ సమావేశంలో పాల్గొన్న మంత్రి రాంప్రసాదరెడ్డి


వైఎస్ఆర్-అన్నమయ్య

తెలుగు జాతీయ దినపత్రిక

వార్త

శుక్రవారం 03 జనవరి 2025


# ప్రతి మహిళా ఒక పారిశ్రామికవేత్త కావాలి..!

- మోరగుడి సభలో కేంద్ర శాస్త్రస సాంకేతిక, భౌగోళిక శాస్త్రస శాఖామంత్రి డా.జితేంద్ర సింగ్





**జమ్మలమడుగు, జనవరి 2, ప్రభాతవార్త:**

స్వయం సహాయక సంఘాల మహిళలు ఆర్థికంగా బలోపేతం కావాలని ప్రతి మహిళా ఒక పారిశ్రామికవేత్తగా ఎదగాలన్నదే కేంద్ర ప్రభుత్వ లక్ష్యమని కేంద్ర శాస్త్ర సాంకేతిక, భౌగోళిక శాస్త్ర శాఖామంత్రి డా.జితేంద్ర సింగ్ పిలుపునిచ్చారు. ఆకాంక్ష జిల్లా బ్లాకుల అభివృద్ధి పురోగతిని సమీక్షించేందుకు జిల్లాకు వచ్చిన కేంద్ర శాస్త్ర సాంకేతిక, భౌగోళిక శాస్త్ర శాఖామంత్రి జితేందర్ సింగ్ గురువారం సాయంత్రం జమ్మలమడుగు మండలం మోరగుడి ఎస్ఆర్ ఫంక్షన్ హాలులో జిల్లా కలెక్టర్ డా.శ్రీధర్ చెరుకూరి అధ్యక్షతన, జమ్మలమడుగు ఎమ్మెల్యే ఆదినారాయణరెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. ఈ సందర్భంగా కేంద్ర మంత్రి మాట్లాడుతూ దేశంలో పేదరిక నిర్మూలన, మహిళాభివృద్ధి, సాధికారిత, పొదుపు సంఘాల బలోపేతంలోనే సాధ్యమవుతుందని ఆ దిశగా కేంద్ర ప్రభుత్వం మహిళా సాధికారత సాధనకు కృషి చేస్తోందన్నారు. మహిళలను ఆర్థికంగా బలోపేతం చేసే దిశగా ఎన్నో రకాల సంక్షేమ పథకాలను కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తోందన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో ఎన్నో కుటుంబాలు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అందిస్తున్న ఆర్థిక సహకారంతో ఆర్థిక పరిపుష్టిని సాధించాయన్నారు. జిల్లాలోని స్వయం సహాయక సంఘాల సభ్యులు ప్రతి ఒక్కరూ ఏదో ఒక రంగంలో స్వయం ఉపాధిని పొందుతున్నారంటే జిల్లా యంత్రాంగం ఎంతో కృషి చేస్తోందని అందుకు అభినందనలు తెలుపుతున్నానన్నారు. ప్రభుత్వం అందించే సహాయ సహకారాలను అందిపుచ్చుకొని ప్రతి మహిళా పారిశ్రామికవేత్తగా రాణించాలన్నారు. ప్రతి మండలం నుంచి చురుగ్గా ఉన్న స్వయం సహాయక గ్రూపులను గుర్తించి వారిని ఈ కామర్స్ బిజినెస్‌లోకి అడుగులు వేసేందుకు ప్రోత్సహిస్తున్నామన్నారు. అంతేకాకుండా వారికి అవసరమైన నైపుణ్యాలను పెంపొందించేందుకు సరైన శిక్షణ కూడా ఇచ్చేందుకు చర్యలు చేపడతామన్నారు. ప్రతి గ్రామీణ మహిళలను గ్లోబల్ బిజినెస్ ఉమెన్‌గా ప్రోత్సహిస్తున్నామన్నారు. అప్పుడే గ్రామీణాభివృద్ధి, మహిళా సాధికారత రెండూ ఫలిస్తాయన్నారు. జమ్మలమడుగు ఎమ్మెల్యే ఆదినారాయణరెడ్డి మాట్లాడుతూ స్వయం సహాయక సంఘాల ద్వారా ప్రాథమిక సెక్టారులోని వ్యవసాయం, ఇండస్ట్రియల్, ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లను ఏర్పాటు చేసేందుకు ప్రోత్సహిస్తున్నామన్నారు. ఇప్పటికే జమ్మలమడుగు నియోజకవర్గంలో ఎన్నో మహిళా సంఘాలు వివిధ రకాలుగా స్వయం ఉపాధి అవకాశాలు పొందుతున్నారన్నారు. ఆకాంక్ష జిల్లా, బ్లాకుల లక్ష్య సాధనలో జమ్మలమడుగు మండల వంద శాతం పురోగతిని సాధిస్తుందన్నారు. అన్ని రంగాల్లో మహిలలను ప్రోత్సహించడంలో జమ్మలమడుగు ముందంజలో ఉందన్నారు. ఆకాంక్ష బ్లాకులో భాగంగా జమ్మలమడుగు మండలంలోని మోరగుడి పొదుపు సంఘాలు ముందంజలో ఉన్నాయన్నారు. జమ్మలమడుగు నియోజకవర్గాన్ని దేశంలోనే ఒక పారిశ్రామిక, ఉపాధికి ఊతమిచ్చే వనరుగా అభివృద్ధి చెందుతోందన్నారు.

అందుకు తగ్గట్లుగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అందిస్తున్న సహాయ సహకారాలకు ధన్యవాదాలు తెలిపారు. అనంతరం మోరగుడి ప్రభుత్వ పాఠశాలలో అన్ని సదుపాయాలతో ఎస్‌హెచ్‌జీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేయనున్న సెంట్రల్ కిచెన్ నిర్మాణం కోసం శిలాఫలకాన్ని కేంద్ర మంత్రి ఆవిష్కరించారు.

ఈ కార్యక్రమంలో టీడీపీ ఇన్‌ఛార్జి నాయకుడు భూపేష్‌రెడ్డి, పీఎస్ పంకజ్ దీక్షిత్, పీఐబీ డైరెక్టర్ నందకిశోర్‌రెడ్డి, ఆర్డీవో సాయిశ్రీ, డీఆర్డీఏ, డ్వామా పీడీలు ఆనంద్ నాయక్, ఆదిశేషారెడ్డి, ఎన్‌డీఏ కూటమి నాయకులతో పాటు మహిళా సంఘాల సభ్యులు, సెర్ప్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

### ఈ నెల 5 న హాకీ బాలుర

## జూనియర్, సబ్ జూనియర్ ఎంపికలు

**పులివెందులలోనీ ఇంటిగ్రేటెడ్ స్పోర్ట్స్ అకాడమి నందు ఎంపికలు**

**అవకాశాన్ని క్రీడాకారులు సద్వినియోగం చేసుకోవాలి**

**హాకీ కడప జిల్లా సెక్రటరీ ఏం.శేఖర్**

**పులివెందుల, జనవరి 2, ప్రభాతవార్త :**

వైఎస్ఆర్ కడప జిల్లా బాలుర జూనియర్ మరియు సబ్ జూనియర్ హాకీ జట్ల ఎంపికలు ఈ నెల 5 వ తేదిన పులివెందులలోని వైఎస్ఆర్ ఇంటిగ్రేటెడ్ స్పోర్ట్స్ అకాడమీ నందు ఉదయం 9 గంటల నుండి జరుగునున్నట్లు హాకీ కడప జిల్లా సెక్రటరీ ఎం. శేఖర్ తెలిపారు. గురువారం ఆయన మీడియాతో మాట్లాడుతూ పులివెందులలో ఎంపికైన సబ్ జూనియర్ బాలుర జట్టు ఈ నెల జనవరి 17 వ తేది నుండి 19 వ తేది వరకు హాకీ ఆంధ్ర ప్రదేశ్ ఆధ్వర్యములో మదనపల్లిలో జరగే 14వ రాష్ట్ర స్థాయి బాలుర సబ్ జూనియర్ చాంపియన్ షిప్ నందు పాల్గొంటారు అని అన్నారు. ఈ ఎంపిక హాజరు అయ్యే క్రీడాకారులు కచ్చితంగా 01012009 వ తేది తరువాత జన్మించినవారై ఉండవలెనన్నారు. అదేవిధంగా జూనియర్ విభాగములో ఎంపికైన బాలుర జట్టు ఈ నెల 2వ వారములో కాకినాడలో జరగే ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర స్థాయి జూనియర్ బాలుర చాంపియన్షిప్ నందు పాల్గొంటారు అని ఇందులో పాల్గొనే క్రీడాకారులు కచింతగా 01012006 వ తేది తరువాత జన్మించినవారై ఉండవలెనన్నారు. ఈ ఎంపికలో పాల్గొనే జూనియర్ మరియు సబ్ జూనియర్ క్రీడాకారులు తమ వెంట ఆధార్ కార్డు మరియు బర్త్ సర్టిఫికేట్ లను తీసుకొని ఈ నెల 5 వ తేది ఉదయం 9:00 కి పులివెందుల పట్టణంలోని స్పోర్ట్స్ అకాడమీ నందు పులివెందుల హాకీ కోచ్ రవి కి రిపోర్ట్ చేయాలనీ ఆయన తెలిపారు. కావున క్రీడాకారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

### 5 వ తేదీ నుండి బ్రహ్మంసాగర్

## ఎడమ కాలువ నీరు నిలుపుదల

**పదిరోజుల తరువాత మళ్లీ నీరు విడుదల, రైతులు గమనించాలి.**

**ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ పి కృష్ణా రెడ్డి**





**బ్రహ్మం గారి మఠం జనవరి 02 ప్రభాతవార్త**

బ్రహ్మసాగర్ ఎడమ కాలువ ద్వారా రైతుల వ్యవసాయ పొలాలకు వచ్చే నీటిని ఈ నెల 5 వ తేదీ ఆదివారం నుండి నీటిని నిలిపివేస్తున్నట్లు తెలుగు గంగ ప్రాజెక్టు పోరుమామిళ్ళ డివిజన్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ పి కృష్ణారెడ్డి తెలిపారు. ఈ సందర్భముగా ఆయన మాట్లాడుతూ, బ్రాహ్మసాగర్ ఎడమ కాలువ పరిధిలో ఉన్న బ్రహ్మంగారి మఠం,పోరుమామిల్ల, కలసపాడు మండలంలోని రైతులు ఈ విషయాన్ని పరిగణనలో పెట్టుకొని నీటిని వాడుకోవాలని ఆయన అన్నారు, ప్రభుత్వ టెండర్ల ప్రకారం, బ్రాహ్మసాగర్ ఎడమ కాలువ పరిధిలో ఉన్న అనుసంధాన కాలువలు, పిల్ల కాలువలు, అలాగే చెరువులు మొదలగు కాలువల ఇరువైపులా పెరిగి పోయిన కంపచెట్లు (జంగిల్ క్లియరెన్స్) తొలగించే పనులు జరుగుతున్నాయని, అందువలన బ్రహ్మసాగర్ ఎడమ కాలువనుండి రైతుల వ్యవసాయ పొలాలకు వచ్చే నీటిని ఈనెల 5 వ తేదీ అనగా ఆదివారం నుండి నిలిపి వేసి, మళ్ళీ పదిరోజుల తరువాత నీటిని వదులుతామనియన్నారు. కాబట్టి బ్రహ్మసాగర్ ఎడమ కాలువ పరిధిలో ఉన్న రైతులు గుర్తుపెట్టుకొని వ్యవసాయ నీటిని వాడుకోవాలని తెలిపారు.అంతేకాకుండా ప్రతి ఒక్క రైతుకూడ పిల్ల కాలువలపై కంపచ్చెట్లను తొలగించే పనులకు సహకరించాలని ఆయన కోరారు.

# వికలాంగుల పించన్ల ధ్రువీకరణ పరిశీలనను పక్కాగా చేయాలి

**షెడ్యూల్ ప్రకారం వైద్య బృందం పించన్ల ఇంటిని సందర్శించాలి.. ప్రభుత్వ మార్గదర్శకాల మేరకు పారదర్శకంగా పరిశీలన జరగాలి..**

**రాయచోటి జనవరి 2 ప్రభాత వార్త**

రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసే మార్గదర్శకాల మేరకు జిల్లాలో వికలాంగుల పెన్షన్ల ధ్రువీకరణ పరిశీలన కార్యక్రమాన్ని పక్కగా చేయాలని జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి సంబంధిత అధికారులను ఆదేశించారు. గురువారం విజయవాడ నుంచి వైద్య ఆరోగ్యశాఖ ప్రత్యేక ముఖ్య కార్యదర్శి కృష్ణబాబు, గ్రామీణ అభివృద్ధి ప్రత్యేక కార్యదర్శి శశిభూషణ్ కుమార్ మరియు సెర్ప్ సీఈవో వీర్య పాండ్యన్... సదరం వైకల్య ధ్రువీకరణ పత్రాల స్క్రీనింగ్ నూతన మార్గదర్శకాలపై జిల్లా కలెక్టర్లు, డిఆర్డిఏ, వైద్యారోగ్య, మున్సిపల్, జీఎస్డబ్ల్యూఎస్ అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా సెర్ప్ సీఈవో వీర్య పాండ్యన్ ప్రభుత్వం ద్వారా జారీ చేయనున్న నూతన మార్గదర్శకాలపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా సమావేశంలో అవగాహన కల్పించారు. ప్రతి జిల్లాలో వైద్య బృందాల ద్వారా సదరం వైకల్య ధ్రువీకరణ పత్రాల పరిశీలనను పూర్తి చేయాలని కలెక్టర్లకు సూచించారు. సమావేశం అనంతరం అధికారులతో కలెక్టర్ మాట్లాడుతూ. రాష్ట్ర ప్రభుత్వం జారీ చేయనున్న మార్గదర్శకాలను అనుసరించి. సదరం వైకల్య ధ్రువీకరణ పత్రాల స్క్రీనింగ్ నిమిత్తం జిల్లాస్థాయిలో ఒక బృందాన్ని ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. వీరి ఆధ్వర్యంలో వివిధ మండల స్థాయి బృందాలను ఏర్పాటు చేస్తారన్నారు. ఆరోగ్య పించనుదారుల ధ్రువీకరణ క్షేత్రస్థాయి పరిశీలన కొరకు ఒక స్పష్టమైన రోడ్డు మ్యాప్ రూపొందించాలని అధికారులను ఆదేశించారు. ఇందులో 85 శాతం మరియు 40 శాతం వికలాంగత్వం పైబడిన రెండు కేటగిరీలలో పరిశీలన పూర్తి చేయాల్సి ఉంటుందన్నారు. ప్రస్తుతం జిల్లాలో దాదాపు 1600 మంది వరకు 85 శాతం పైబడి వైకల్యత్వం కలిగిన వారు ఉన్నట్లు నివేదికలు చెబుతున్నాయని... వాటిని పరిశీలించాల్సిన బృందాల సంఖ్య ప్రకారం రూట్ మ్యాప్ ను సిద్ధం చేసుకోవాలని సూచించారు. నియోజకవర్గ వారీగా ఆయా మండలంలో ఏ గ్రామంలో ఎన్నెన్ని పెన్షన్లు ఉన్నాయన్న సమాచారాన్ని ముందుగానే సిద్ధం చేసుకోవాలని తెలిపారు. బృందాలు ఏర్పాటైన పిదప షెడ్యూల్ ప్రకారం పరిశీలన పూర్తి చేయాలి. ఎక్కడ ఎవరి ఒత్తిడికి గురికాకుండా పారదర్శకంగా పరిశీలన పూర్తి చేయాలన్నారు. ప్రభుత్వం జారీచేసిన



మార్గదర్శకాల మేరకు బృందాల ఏర్పాటు నిమిత్తం డిఎంహెచ్వో డి సి హెచ్ ఎస్ మరియు కడప జిజిహెచ్ సూపరింటెండెంట్ లతో సమన్వయం చేసుకోవాలని, అలాగే క్షేత్రస్థాయిలో పరిశీలనకు వెళ్లే బృందాలకు సరైన వసతి సౌకర్యాలు ఉండేలా తగు చర్యలు తీసుకోవాలని డిఆర్డిఏ పిడిని కలెక్టర్ ఆదేశించారు. ప్రభుత్వం జారీ చేసే నూతన మార్గదర్శకాలు జిల్లాకు అందిన వెంటనే వైద్య బృందాల కేటాయింపు మరియు పరిశీలన కార్యక్రమాన్ని చేపట్టి నిర్దేశిత కాలం పరివితిలోగా త్వరితగతిని పూర్తిచేయాలని చెప్పారు. అనంతరం వివిధ అంశాలలో కలెక్టర్ పలు సూచనలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో డిఆర్డిఏ, వైద్యారోగ్య, పంచాయితీ, జిఎస్డబ్ల్యూఎస్ జిల్లా అధికారులు, మున్సిపల్ కమిషనర్లు తదితరులు పాల్గొన్నారు.

**ప్రధాన మంత్రి సూర్యఘర్ పథకం, పిఎం కిసాన్ మరియు పిఎం విశ్వకర్మపై దృష్టి కేంద్రీకరించిన మంత్రి ముఖ్యాంశాలు:**

### ప్రజా ప్రతినిధుల క్రియాశీల పాత్ర కోసం పిలుపు

YSR కడప 2019 నుండి టాప్ 3 ర్యాంక్‌లలో ఉంది: ఆకాంక్షాత్మక జిల్లాల కార్యక్రమం యొక్క విజయ గాథ పోస్ట్ చేసిన తేదీ: 02 జనవరి 2025 4:34PM PIB ఢిల్లీ ద్వారా సైన్స్ అండ్ టెక్నాలజీ కోసం కేంద్ర సహాయ మంత్రి (స్వతంత్ర బాధ్యత); భూ శాస్త్రాలు మరియు PMO, అణు ఇంధన శాఖ, అంతరిక్ష శాఖ, సిబ్బంది, ప్రజా ఫిర్యాదులు మరియు పెన్షన్ల శాఖ సహాయ మంత్రి డాక్టర్. జితేంద్ర సింగ్ వైఎస్ఆర్ కడప జిల్లాలో తన పర్యటన సందర్భంగా ఆకాంక్ష జిల్లాల కార్యక్రమంలో భాగంగా అభివృద్ధి కార్యక్రమాలపై సమగ్ర సమీక్ష నిర్వహించారు.

2018లో ప్రధాని నరేంద్ర మోదీ ప్రారంభించిన చొరవతో వైఎస్ఆర్ కడపను మోడల్ జిల్లాగా ఏర్పాటు చేయడం ద్వారా ఆరోగ్యం, విద్య, వ్యవసాయం, మౌలిక సదుపాయాలు, ఆర్థిక సమ్మేళనం వంటి రంగాల్లో విశేషమైన విజయాలను ఈ సమీక్ష ప్రదర్శించింది. సామాజిక అభివృద్ధిలో జిల్లా అసాధారణ ప్రగతిని డా. జితేంద్ర సింగ్ ప్రశంసించారు.

**ఆర్థిక సూచికలు.**

వైఎస్ఆర్ కడపను ఆంధ్రప్రదేశ్‌లో అత్యుత్తమ పనితీరు కనబరుస్తున్న జిల్లాల్లో ఒకటిగా మార్చడంలో కీలకమైన లక్ష్యం జోక్యాలు మరియు సహకార పాలన యొక్క ప్రాముఖ్యతను మంత్రి నొక్కి చెప్పారు. జిల్లా సంస్థాగత ప్రసవాల రేటును 100 సాధించింది, రాష్ట్ర మరియు జాతీయ సగటులను అధిగమించింది మరియు ఆరేళ్లలోపు పిల్లలలో తీవ్రమైన అక్యూట్ మాల్ న్యూట్రిషన్ (SAM)ని 0.6 కి తగ్గించింది. 911 నెలల వయస్సు గల పిల్లలకు ఇప్పుడు పూర్తి రోగనిరోధకత కవరేజీతో 99 మరియు వారి మొదటి త్రైమాసికంలో గర్భిణీ స్త్రీలలో 96 గర్భిణీ స్త్రీలు వారి మొదటి త్రైమాసికంలో ప్రసూతి సంరక్షణ పొందుతున్నారు, శ్రీశ్రీ కడప మాతా మరియు శిశు ఆరోగ్య ఫలితాలలో ప్రమాణాలను నెలకొల్పింది. పటిష్టమైన స్థానిక ఆరోగ్య మౌలిక సదుపాయాలతో కూడిన POSHAN అభియాన్ మరియు ఆయుష్మాన్ భారత్ వంటి ఫ్లాగ్‌షిప్ ప్రోగ్రామ్‌లను సమర్థవంతంగా అమలు చేయడం ఈ విజయాలకు కారణమని చెప్పవచ్చు.

విద్యలో, జిల్లా పాఠశాలల్లో 100 ఫంక్షనల్ డ్రింకింగ్ వాటర్, విద్యుత్ మరియు టాయిలెట్ సౌకర్యాలను నివేదించింది. విద్యా సంవత్సరం ప్రారంభమైన ఒక నెలలోపు విద్యార్థులందరికీ పాఠ్యపుస్తకాలు అందేలా ఇది నిర్ధారిస్తుంది. ప్రైమరీ నుండి సెకండరీ స్థాయిలకు పరివర్తన రేట్లు ఆకట్టుకునే విధంగా 98 ఉండగా, స్త్రీ అక్షరాస్యత 72.3 కి పెరిగింది. శీలీ శీబీశీ। పథకం కింద, అత్యాధునిక అభ్యాస వాతావరణాలను సృష్టించే లక్ష్యంతో కార్యక్రమాలు, విద్యా ఫలితాలను మరింత బలోపేతం చేశాయి, విద్యార్థులలో సమగ్ర అభివృద్ధిని పెంపొందించాయి

వైఎస్ఆర్ కడపలో వ్యవసాయం ఆధునిక పద్ధతులు మరియు సాంకేతికతతో గణనీయమైన వృద్ధిని సాధించింది. మైక్రోఇరిగేషన్ ఇప్పుడు నికర విత్తిన విస్తీర్ణంలో 65.17 ఆక్రమించింది, ఇది 2018లో 41.59 నుండి పెరిగింది, అయితే ఈ సంవత్సరం పంపిణీ చేయబడిన 6,950 సాయిల్ హెల్త్ కార్డులు దిగుబడిని ఆప్టిమైజ్ చేయడానికి అవసరమైన జ్ఞానంతో రైతులకు శక్తినిచ్చాయి. కృత్రిమ గర్భధారణ మరియు జంతువుల టీకా కార్యక్రమాలు అనుబంధ రంగాలలో ఉత్పాదకతను మరింత పెంచాయి. ప్రధాన మంత్రి కిసాన్ సమ్మాన్ నిధి (PM-KISAN) పథకం కింద, 2,10,481 మంది రైతులకు 126 కోట్లు పంపిణీ చేయబడ్డాయి. వైఎస్ఆర్ కడపలో వ్యవసాయం ఆధునిక పద్ధతులు మరియు సాంకేతికతతో గణనీయమైన వృద్ధిని సాధించింది. మైక్రోఇరిగేషన్ ఇప్పుడు నికర విత్తిన విస్తీర్ణంలో 65.17 ఆక్రమించింది, ఇది 2018లో 41.59 నుండి పెరిగింది, అయితే ఈ సంవత్సరం పంపిణీ చేయబడిన 6,950 సాయిల్ హెల్త్ కార్డ్లు దిగుబడిని ఆప్టిమైజ్ చేయడానికి అవసరమైన జ్ఞానంతో రైతులకు శక్తినిచ్చాయి. కృత్రిమ గర్భధారణ మరియు జంతువుల టీకా కార్యక్రమాలు అనుబంధ రంగాలలో ఉత్పాదకతను మరింత పెంచాయి. ప్రధాన మంత్రి కిసాన్ సమ్మాన్ నిధి (PM-KISAN) పథకం కింద, 2,10,481 మంది రైతు లకు 126 కోట్లు పంపిణీ చేయబడ్డాయి, ఇది గ్రామీణ జీవనోపాధికి మద్దతు ఇవ్వడానికి ప్రభుత్వ నిబద్ధతను నొక్కి చెబుతుంది.

మౌలిక సదుపాయాల కల్పనలో జిల్లా గణనీయమైన ప్రగతిని సాధించింది. దాదాపు 95 కుటుంబాలకు ఇప్పుడు జల్ జీవన్ మిషన్ కింద కుళాయి నీరు అందుబాటులో ఉంది, ఇది 2.7 లక్షల కుటుంబాలకు సురక్షితమైన తాగునీటిని అందిస్తోంది. ప్రధాన మంత్రి ఆవాస్ యోజన (శీలీతి) కింద హౌసింగ్ ప్రాజెక్టులు రూ.1,159 కోట్ల కంటే ఎక్కువ పెట్టుబడులతో గ్రామీణ మరియు పట్టణ ప్రాంతాలలో 96,000 కుటుంబాలకు పక్కా గృహాలను అందించాయి. అదనంగా, కడప అన్ని వాతావరణ రహదారుల ద్వారా 100 కనెక్టివిటీని సాధించింది, రిమోట్ కమ్యూనిటీలకు ప్రాప్యతను మెరుగుపరుస్తుంది మరియు మెరుగైన ఆర్థిక అవకాశాలను ఎనేబుల్ చేసింది.

ఆర్థిక చేరిక ప్రయత్నాలు 2.59 లక్షల జన్ ధన్ ఖాతాలను ప్రారంభించి, 94.7 ఆధార్‌తో అనుసంధానించబడిన నివాసితులకు సాధికారతను అందించాయి. ..825 కోట్ల విలువైన ముద్రా రుణాలు చిన్న వ్యాపార యజమానుల వ్యవస్థాపక స్ఫూర్తికి ఆజ్యం పోశాయి, అయితే శీలీ కౌశల్ వికాస్ యోజన కింద నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలు 17,500 మంది యువతను ధృవీకరించాయి, వారి ఉపాధిని మెరుగుపరుస్తాయి మరియు జిల్లా ఆర్థిక వృద్ధికి దోహదపడ్డాయి తన పర్యటనలో, డాక్టర్ జితేంద్ర సింగ్ జిల్లా విజయాన్ని ఆకాంక్షించే జిల్లాల కార్యక్రమం యొక్క ప్రభావానికి నిదర్శనంగా గుర్తించారు. ప్రభుత్వ పథకాల కలయిక, రియల్ టైమ్ డేటా మానిటరింగ్ మరియు కమ్యూనిటీ భాగస్వామ్యం అభివృద్ధి కోసం ఒక స్థిరమైన నమూనాను ఎలా సృష్టించిందో ఆయన హైలైట్ చేశారు.

వివిధ కేంద్ర ప్రభుత్వ పథకాల ప్రయోజనాల గురించి అవగాహన కల్పించే లక్ష్యంతో వర్క్‌షాప్‌లు నిర్వహించాలని డాక్టర్ జితేంద్ర సింగ్ జిల్లా యంత్రాంగాన్ని ఆదేశించారు. ప్రభావవంతంగా చేరుకోవాల్సిన అవసరాన్ని నొక్కిచెప్పిన మంత్రి, ఈ పథకాల క్రింద లభించే అవకాశాలు మరియు వనరుల గురించి ప్రజలకు, ముఖ్యంగా గ్రామీణ మరియు మారుమూల ప్రాంతాల్లోని ప్రజలకు అవగాహన కల్పించడం యొక్క ప్రాముఖ్యతను ఎత్తిచూపారు. వర్క్‌షాప్‌లు విధాన రూపకల్పన మరియు అట్టడుగు స్థాయి అమలు మధ్య అంతరాన్ని తగ్గించడానికి ఒక వేదికగా ఉపయోగపడతాయి, ఉద్దేశించిన లబ్ధిదారులు తమ పథకాలను సమర్థవంతంగా మరియు సజావుగా పొందగలరని నిర్ధారిస్తుంది.

సమాజంలోని వివిధ వర్గాల సాధికారత లక్ష్యంగా ప్రధానమంత్రి సూర్యఘర్, పీఎం కిసాన్, పీఎం విశ్వకర్మ వంటి ప్రధాన పథకాలపై దృష్టి సారించాల్సిన అవసరాన్ని మంత్రి నొక్కి చెప్పారు.

### గండికోట విజిట్ ఫోటోలు









## రాయలసీమ అగ్నివన్నికుల క్షత్రియ సేవా సంఘం నూతన సంవత్సరం క్యాలెండర్లు ఆవిష్కరణ



పీలేరు, జనవరి 02 ప్రభాతవార్త :

శ్రీశైల మల్లికార్జు బ్రహ్మారాంబిక అన్నదాన సత్రం కమిటీ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా రాయలసీమ అగ్నివన్నికుల క్షత్రియ సేవా సంఘం నూతన సంవత్సరం క్యాలెండర్లు ఆవిష్కరణ కార్యక్రమం జరుగుతున్నది. అందులో భాగంగా గురువారం పట్టణం, సరోజినీ దేవి వీధి, రాయలసీమ అగ్నివన్నికుల క్షత్రియ సేవా సంఘం కార్యాలయంలో నూతన సంవత్సరం(2025) క్యాలెండర్లు ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమం సంఘం పీలేరు నియోజకవర్గం కార్యదర్శి కే సుబ్రహ్మణ్యం (చిన్న), మండల ఇన్చార్జ్ రాజేంద్ర ఆధ్వర్యంలో జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, రాయలసీమ అగ్నివన్నికుల క్షత్రియ సంఘం సాధించిన విజయాలు, సాంప్రదాయాలు , సంస్కృతిని ప్రతి ఒక్కరికీ అందుబాటులోకి తీసుకురావడమే ఈ క్యాలెండర్ లక్ష్యం. మా సంఘం పేద ప్రజల అభ్యున్నతికి, విద్యా సహాయం, ఆర్థిక సాయం, అన్నదాన కార్యక్రమాలకు ప్రధానంగా దోహదం చేస్తోంది. ఇలాంటి కార్యక్రమాల ద్వారా సంఘం సభ్యులందరినీ మరింత దగ్గరగా తీసుకురావడానికి మా ప్రయత్నం అని అన్నారు. కార్యక్రమంలో శ్రీశైల మల్లికార్జు బ్రహ్మారాంబిక అన్నదాన సత్రం పీలేరు పట్టణ కమిటీ మండల ఇంచార్జ్ విజయకుమారి, పంచాయతీ ఇంచార్జ్ పాండు, భూపతి, మణీ, నాగ ముని, హరీష్, తేజ, వసంతమ్మ, నాగరాజు, కేశవ, బాలాజీ, ప్రభాకర్, వేణుగోపాల్, లక్ష్మీదేవి, జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాలలలో మౌలిక వసతులు కల్పించాలి



వాల్మీకిపురం, జనవరి 02 ప్రభాతవార్త :

పాఠశాలల్లో కనీస మౌలిక వసతుల కల్పన ఉండేలా చూసుకోవాల్సిన బాధ్యత ఆయా పాఠశాలల హెచ్ఎంలతో పాటు ఎస్ఎంసీ చైర్ పర్సన్లపై ఉందని మండల విద్యాధికారులు వెంకటరత్నం, లక్ష్మిలు అన్నారు గురువారం స్థానిక ప్రభుత్వ పీవీసీ ఉన్నతపాఠశాల ఆవరణలో జరిగిన మండలస్థాయి పాఠశాల యాజమాన్య కమిటీ శిక్షణా తరగతులను వారు ప్రారంభించారు ఈ సందర్భంగా శిక్షణాకార్యక్రమాన్ని ఉద్దేశించి వారు మాట్లాడుతూ హెచ్ఎంలు, ఎస్ఎంసీ చైర్మన్లు, సభ్యులు సంయుక్తంగా కలిసికట్టుగా ముందుకెళ్లి పాఠశాల అభివృద్ధితో పాటు విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధి జరిగే విధంగా కృషిచేయాలని సూచించారు. మండలంలోని 04 యూపీ, 54ప్రాథమిక, 08 ఉన్నత పాఠశాలల్లో సమాన స్థాయిలో అభివృద్ధితో టు విద్యార్థుల సామార్థంలో ఉత్తమ ఫలితాలు సాధించేవిధంగా కృషిచేయాలని సూచించారు ఈ కార్యక్రమంలో మండలంలోని ప్రభుత్వపాఠశాలల హెచ్ఎంలు, ఎస్ఎంసీ చైర్మన్లు, సభ్యులు, సీఆర్పీలు రమణప్ప, ముత్యాలు, రామస్వామి, విజయ్, రెడ్డిసులోచన తదితరులు పాల్గొన్నారు.

## 104 వైద్య సేవలను ప్రజలను సద్వినియోగం చేసుకోవాలి



సంబేపల్లి; జనవరి 2, ప్రభాత వార్త..

మండల పరిధిలోనే ప్రతి గ్రామంలో 104 ద్వారా ప్రజల వద్దకే వైద్య సేవలో అందించే సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా వైద్యాధికారి అన్నారు గురువారం మూటకట్ల గ్రామంలో 104 ద్వారా వచ్చే సేవలను జిల్లా వైద్యాధికారి ఆకాశంకంగా తనిఖీ చేశారు అక్కడ వైద్య సిబ్బంది అందించే వైద్య సేవలపై ఆయన ఆరా తీసి అక్కడ ఉన్నటువంటి ప్రజలను అడిగి తెలుసుకున్నారు ఈ సందర్భంగా డాక్టర్ కొండయ్య మాట్లాడుతూ వైద్య సేవలను ప్రతి ఒక్కరు సద్విని చేసుకోవాలని ఇక్కడ రక్త పరీక్షలు ఉచితంగా లభిస్తాయని అన్నారు అన్నారు అంతేకాకుండా గుండెకు సంబంధించిన ఈసీజీ ఇటువంటి పరీక్షలు కూడా ఇక్కడ నిర్వహిస్తారన్నారు ప్రతి ఒక్కరూ ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు దోమతెరలను వాడాలన్నారు దోమతెరలు వాడడం వల్ల మలేరియా డెంగ్యూ చిక్కును జ్వరాలు రాకుండా ఉంటాయన్నారు గ్రామాల్లో లార్వాలు వృద్ధి చెందకుండా వాటిపై ముందస్తు చర్యలు చేపట్టాలని అన్నారు ఈ కార్యక్రమంలో డాక్టర్ మధుసూదన్ రెడ్డి యూనిట్ ఆఫీసర్ ప్రసాద్ యాదవ్ హెల్త్ అసిస్టెంట్ హెల్త్ అసిస్టెంట్ రవిశంకర్ ఏఎన్ఎంలు ఆశాలు పాల్గొన్నారు.

## డైరీ, క్యాలెండర్ల ఆవిష్కరణ



పులివెందుల, డిసెంబరు 5, ప్రభాతవార్త :

పులివెందులనియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ ఎం.రవీంద్ర రెడ్డి సతీమణి లత, మండలం విద్యాశాఖధికారులు ఎం. ఓబులేసు, శారదాదేవి, సింహాద్రిపురం మాజీ జడ్పీటీసీ సభ్యులు పోరెడ్డి ప్రభాకర్ రెడ్డి లచే రాష్ట్రోపాధ్యాయ సంఘం ఆంధ్రప్రదేశ్ 2025 డైరీ లను, క్యాలెండరు లను అందించారు. ఈ కార్యక్రమం లో సింహాద్రిపురం ఎస్టీయూ ఏపీ నాయకులు అంగడి నాగేంద్ర పి.వి. పద్మనాభరెడ్డి, పి. మహేంద్రనాథ్ రెడ్డి, జనార్దన్ రెడ్డి, విజయ వర్ధన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కూడా చైర్మన్‌కు శుభాకాంక్షలు

చిట్వేలి,జనవరి 2,ప్రభాతవార్త:

టిడిపి బాధ్యులు, కూడా చైర్మన్ ముక్కారూపానంద రెడ్డి, వారి సతీమణి వరలక్ష్మిని గురువారం వారి స్వగృహంలో కలిసి జ్ఞాపకం అందించి, నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపినట్లు మండల భాజపా మహిళా మోర్చా అధ్యక్షురాలు రాయన ఆది లక్ష్మమ్మ తెలిపారు. పలు సేవా కార్యక్రమాలతో ప్రజలకు మంచి చేసే మీరు మరింత రాజకీయ భవిష్యత్తును పొందాలని కోరుకున్నట్లు ఆమె తెలిపారు. కుమారుడు హరి, కుటుంబసభ్యులు పాల్గొన్నారు.



## ప్రకృతి వ్యవసాయం చాలా ప్రయోజనకరం



సుండుపల్లి,జనవరి02,ప్రభాతవార్త:

మండలంలోని మడితాడు గ్రామం లో పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించడం. ఈ సందర్భంగా ఏడిఏడిఏ శ్రీలత మాట్లాడుతూ తక్కువ ఖర్చుతో కాషాయాలు, ద్రవణాలు తయారు చేసుకొని పంటలు పండుంచు కోవడం ద్వారా రైతులు ఆరోగ్యకరమైన ఆహారం పొందమే గాక భూమి నిస్సా రం కాకుండా కాపాడు కోవచ్చునని వివరించారు. అలాగే మామిడి లో తేనె మంచుకు తగిన సలహాలు ఇవ్వడం జరిగింది. అనంతరం ఎటిఎం మోడల్ ను కూరగాయలు పంటను పరిశీలించి పలు సూచనలు సలహాలు ఇవ్వడం జరిగింది. ఇందులో మండలవ్యవసాయఅధికారి మహబూబ్ బాషా, వి హెచ్ ఎ రామకృష్ణ, ప్రకృతి వ్యవసాయసిబ్బంది, యూనిట్ ఇంచార్జి ఎస్. వెంకటయ్య, రైతులు పాల్గొన్నారు.

## పారిశుద్ధంపై ప్రత్యేక చర్యలు తీసుకోవాలి



పీలేరు, జనవరి 02 ప్రభాతవార్త :

మండలంలోని అన్ని గ్రామ పంచాయతీలలో పారిశుద్ధంపై ప్రత్యేక దృష్టి సారించాలని ఇన్చార్జి ఎంపీడీవో లతీఫ్ ఖాన్ అన్నారు. గురువారం స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నెల 6వ నుంచి అన్ని చెత్త సేకరణ కేంద్రాలను వాడకం లోకి తీసుకురావాలన్నారు. మండలంలో ఇళ్ల నిర్మాణాలు వేగవంతం చేయాలన్నారు. అభివృద్ధి. సంక్షేమంపై దృష్టి సారించాలన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు హరిప్రసాద్ నాయుడు, సిగ్నతుల్లా. సిద్దయ్య, అయ్యప్ప గంగాదేవి, హిమబిందు, సంయుక్త తదితరులు పాల్గొన్నారు.

## వాహనదారులు అన్ని పత్రాలు కలిగి ఉండాలి

అట్లూరు జనవరి 2 ప్రభాత వార్త :



బద్వేల్ కడప ప్రధాన రహదారి రెడ్డిపల్లి పెట్రోల్ బంక్ సమీపంలో అట్లూరు ఎస్సై రామకృష్ణ గురువారం వాహన తనిఖీలు నిర్వహించారు. జిల్లా ఇంచార్జ్ఎస్పీ విద్యా సాగర్ నాయుడు ఆదేశాల మేరకు విజుబుల్ పోలీసింగ్ లో భాగంగా ఈ తనిఖీలు నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. ముఖ్యంగా ఆటోలలో పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కించరాదని, వాహనాలకు సంబంధించిన అన్ని పత్రాలను వెంట ఉంచుకోవాలని తెలిపారు. అలాగే ద్విచక్ర వాహన దారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది భాస్కర్, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## రైతుల పాలిట వరం పీఎం కిసాన్ సమ్మాన్ నిధి

వేంపల్లి, డిసెంబరు 5, ప్రభాతవార్త :



ఎన్డీఏ ప్రభుత్వం రైతులకు పెట్టుబడి సాయం క్రింద అందించే మొత్తం రూ.6000నుండి రూ.10000 వరకు పెంచడం హర్షణీయమని భాజపా జిల్లా ప్రధాన కార్యదర్శి గాలి హరి ప్రసాద్ అన్నారు. వేంపల్లిలో గురువారం ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం 2019 నుంచి రైతులకు కిసాన్ సమ్మాన్ నిధి ద్వారా ఎలాంటి అవినీతి జరగకుండా నేరుగా రైతుల ఖాతాల్లో జమ అవుతోందని చెప్పారు. కేంద్ర క్యాబినెట్ సమావేశంలో పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారని చెప్పారు అలాగే పంటల బీమా పథకమైన ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజనను మరింతగా మెరుగుపరచాలని నిర్ణయించడం జరిగిందని అన్నారు. ఈ పథకం రైతుల జీవితాల్లో గణనీయమైన మార్పు తెచ్చిందని, కేంద్రం కేటాయింపులను రూ.69,515 కోట్లకు పెంచుతూ ఆమోదం తెలిపిందని పేర్కొన్నారు. అలాగే, 50 కిలోల డీఏపీ ఎరువుల బస్తాను రూ.1,350 చొప్పున రైతులకు అందజేసేందుకు రూ.3,850 కోట్ల ప్రత్యేక ప్యాకేజీని పొడిగిస్తున్నట్లు వెల్లడించారు. ప్రధాని నరేంద్ర మోదీ రైతు సంక్షేమమే ధ్యేయంగా పని చేస్తూ 2025 లో రైతులకు కానుక గా ఇవ్వనున్నారని తెలిపారు.

## ద్విచక్ర వాహనం ఢీకొని మహిళకు తీవ్ర గాయాలు

సిద్దవటం, జనవరి 2, ప్రభాతవార్త:

ద్విచక్ర వాహనం ఢీకొని మూలపల్లె క్రాస్ వద్ద బుధవారం రాత్రి మహిళలకు బలమైన గాయాలు తగలడంతో మెరుగైన వైద్య సేవలు కోసం స్థానికులు 108 వాహనంలో స్థానిక వైద్యశాలకు తరలించారు. ఏఎస్సై సుబ్బరామచంద్ర వివరాల మేరకు మండలంలోని సిద్దవటం, భాకరాపేట ప్రధాన రహదారి పక్కన కరుణ టీ దుకాణంలో పనిచేసే మూలపల్లె గ్రామానికి చెందిన పడిగెల రాణి(40) టి స్టాల్‌లో పని ముగించుకొని స్వగ్రామానికి వెళ్తుండగా మూలపల్లె క్రాస్ రహదారి వద్ద బుధవారం రాత్రి రిమ్స్ దంత వైద్యశాల ఔట్‌సోర్సింగ్ పద్ధతిలో విధులు నిర్వహిస్తున్న మేకల వెంకట సుబ్బయ్య ద్విచక్ర వాహనంలో వెళ్తూ రాణిని ఢీకొనడంతో బలమైన గాయాలు తగిలాయి. సిద్దవటం వైద్యశాలకు స్థానికులు 108 వాహనంలో చికిత్స కోసం తరలించారు. మెరుగైన చికిత్స కోసం వైద్యులు కడప సర్వజన ఆసుపత్రికి తరలించారు. బాధితురాలు ఫిర్యాదు మేరకు స్థానిక పోలీసులు కేసు నమోదు చేశారు.

## ప్రొద్దుటూరు ఏపీ ఎన్జీవో క్యాలెండర్ ఆవిష్కరణ

ప్రొద్దుటూరు అర్బన్, జనవరి 2, ప్రభాతవార్త ;

స్థానిక ఏపీ ఎన్జీవో కార్యాలయంలో గురువారం 2025 సంవత్సర నూతన క్యాలండర్ ముఖ్య అతిధిలుగా ప్రొద్దుటూరు మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున, తిరుపతి ఎస్టిఓ స్వామి చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మికులు, విశ్రాంత ఉద్యోగులు ఒక యునైటెడ్ గా ఉండి సమస్యల సాధన లో ముందు ఉండాలని ,అలాగే ప్రజలకు మంచి సేవలు అందించి మంచి పేరు తెచ్చు కోవాలని సూచించారు. ఉప ఖజానా అధికారి తిరుపతి స్వామి మాట్లాడుతూ ఉద్యోగుల సమస్యలు పరిష్కారంలో విషయములో ప్రొద్దుటూరు ప్రెసిడెంట్ రఘు రామిరెడ్డి ముందు వరుసలో ఉన్నందుకు అభినందించారు. తదుపరి ఎన్జీవో అధ్యక్షులు రఘురామిరెడ్డి మాట్లాడుతూ గత ప్రభుత్వం లో పూర్వం ఉద్యోగ నాయకులు సంపాదించిన యెన్నో రాయితీలు పోగొట్టు కావడానికి కారణం మన ఉద్యోగులతో ఐక్యతను కోల్పోవడం అని తెలిపారు. ప్రభుత్వం సమస్యల విషయంలో స్పందించకపోవడం దారుణమని ఇలాగే కొనసాగితే రాష్ట్ర నాయకత్వం, జిల్లా ఏపీ ఎన్జీవో నాయకత్వం పిలుపునిస్తే ముందు వరుసలో ఉంటామని తెలిపారు తదుపరి విశ్రాంతఉద్యోగుల అధ్యక్షులు దస్తగిరి రెడ్డి మాట్లాడుతూ ఈహెచ్ఎస్ స్కీమ్ ఒక కంటికి, పంటికి తప్ప ఏ విధంగా ఉపయోగపడడం లేదని, ఈ స్కీమ్ ని మంచిగా అన్ని వ్యాధులకు వర్తింపచేయాలని ,ఈ విషయంలో ఎన్జీవో అసోసియేషన్ పోరాడాలని కోరారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి రామసుబ్బయ్య, సహ అధ్యక్షులు సదా శివ, కోశాధికారి ప్రమీలా, ఉమెన్ వింగ్స్ అధ్యక్షురాలు జయమ్మ, ప్రొద్దుటూరు తాలూకా అందరు కార్యవర్గ సభ్యులు, ఉమెన్స్ వింగ్స్ సభ్యురాలు, ఇతర ఉద్యోగులు, సచివాలయ ఉద్యోగులు, విశ్రాంత ఉద్యోగులు పెద్ద యెత్తున పాల్గొన్నారు.




## జాడలేని ఉద్యానవన శాఖాధికారులు , మామిడి తోటల పిచికారీపై ఆందోళన

గుర్రంకొండ, జనవరి 2, ప్రభాతవార్త



గుర్రంకొండ మండలంలో ఉద్యానవనశాఖాధికారులు పండ్లతోటలపై రైతులకు అవగాహన కార్యక్రమాల జాడ లేకపోవడంతో రైతులు ఆందోళనకు గురవుతున్నారు. మామిడి తోటలు పూత దశ ఆరంభం కావడంతో రైతులు ఎ సమయంలో పిచికారీ చేయలి అనేదనిపై సంధిగ్దంలో వున్నారు. గతంలో ఉద్యానవనశాఖాధికారులుగ్రామాలలో రైతులకు అవగాహన సదస్సులు ఏర్పాటు చేసి తగు సూచనలు, సలహాలు అందించేవారు. అయితే క్రమేణా ఆ అధికారులు తమకు ఏమి పట్టనట్లుగా వ్యవహరించడంపై రైతులు మండలంలో ఉద్యానవనశాఖాధికారులు వున్నారా లేరా అనే అనుమానాలు రేకెత్తిస్తున్నాయి. ప్రభుత్వ పథకాల సబ్సిడీల గురించి ఏవి వచ్చాయి ఏస్కీములలో దరఖాస్తు చేసుకోవచ్చు అనేదానిపై, నష్టపోయిన రైతులు ప్రభుత్వ పథకాల లబ్దిపొందుటకు ఆసరాగా వుండాల్సిన అధికారులు గ్రామాలలోని రైతులు, పండ్లతోటలవైపు కన్నెత్తి చూడకపోవడంతో రైతులు ప్రతి సంవత్సరం నష్టాలబాట పడుతున్నారు. ఇటీవల కురిసిన ముసురు వర్షాలకు అక్కడ వచ్చిన పూతతోపాటు ఆకులు కూడా నల్లగా మాడిపోతున్నట్లు రైతులు ప్రభాతవార్తతో విన్నవించారు. వర్షాభావ పరిస్థితులనుబట్టీ ఏమాసంలో పండ్లతోటలకు మందులు పిచికారీ చేయాలి, ఏయే మందులు పిచికారీ చేయాలి అనేదానిపై అవగాహన లేకపోవడంతో పొగ మంచు కురుస్తుండడంతో వాతావరణం అనుకూలించక గత సంవత్సరం కూడా పంట దిగుబడి 25 శాతం కూడా రాకపోవడంతో రైతులకు యాజమాన్య ఖర్చులు కూడా రాకపోవడంతో రైతులు ఈ సంవత్సరం కూడా పంట దిగుబడి కూడా వస్తుందా రాదా అనేదానిపై అనుమానాలు కలిగిస్తున్నాయి. అధికారుల పనితీరును కూడా ఉన్నతాధికారులు గ్రహించకపోవడంతో తమకు జీతాలు వస్తే చాలు అన్నట్లుగా అధికారులు వ్యవహరిస్తున్నారు. పనిచేసినా చేయకపోయినా అడిగేనాథులు కరువైనపుడు పరిస్థితులు ఇలానే వుంటాయి. అందుకు ఉన్నతాధికారులైనా స్పందించి మండల ఉద్యానవనశాఖాధికారులు ఏమి పనిచేస్తున్నారో తెలుసుకొని, పండ్లతోటలపై సబ్సిడీల గురించి రైతులకు యాజమాన్య పద్ధతులపై అవగాహన కల్పించాలని రైతులు కోరుతున్నారు.

## ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధిలో SMC పాత్ర ఎంతో కీలకం

కెవిపల్లి జనవరి 02 ప్రభాతవార్త :



మండలంలోని ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి పాఠశాల యాజమాన్యం కమిటీ సభ్యుల క్రియాశీల పాత్ర ఎంతైనా ఉందని మండల విద్యాశాఖ అధికారి శ్రీ పి రెడ్డి భాషా అన్నారు నేడు స్థానిక ఆదర్శ పాఠశాల నందు మండలంలోని మొత్తం 72 ప్రభుత్వ పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు మరియు యాజమాన్య కమిటీ సభ్యులకి ఒకరోజు శిక్షణా సమావేశం జరిగింది. ఈ శిక్షణా సమావేశాన్ని ఉద్దేశించి మండల విద్యాశాఖ అధికారి శ్రీ పి.రెడ్డి భాషా మాట్లాడుతూ పాఠశాల యాజమాన్య కమిటీ సభ్యులు పాఠశాల అభివృద్ధికి విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తు కోసం బాధ్యత తీసుకోవాలని అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల నమోదు పెంచుటకు, పాఠశాల మౌలిక వసతుల కల్పనలో సమాజ భాగస్వామ్యం పెంచుటకు కృషి చేయాలని కోరారు. అంతేగాక స్థానిక దాతలు , పూర్వ విద్యార్థులు సహకారంతో ప్రభుత్వ బడిన అభివృద్ధికి కృషి చేయాలని,బడి బయట పిల్లలు లేకుండా చూడాలని బాల్య వివాహాలని నిర్మూలించాలని అన్నారు. రిసోర్స్ పర్సన్లు శ్రీ కె.ముని కృష్ణారెడ్డి ,శ్రీ పి. సుధాకర్ శ్రీ బి మన్మథ చారి రిసోర్స్ ఎస్ఎంసి చైర్మన్ శ్రీ ధనుంజయ నాయుడు సమావేశానికి హాజరైన ప్రధానోపాధ్యాయులకు మరియు యాజమాన్య కమిటీ సభ్యులకు వారి వారి పాఠశాల నిర్వహణలో కమిటీ సభ్యుల పాత్ర, బాల్య వివాహాల నిర్మూలన ,మరియు బడిబయట పిల్లలు లేకుండా చూడడం ఇంకా పిల్లలు మత్తుపదార్థాల వినియోగంపై కలిగే దుష్పరిమాణాలు గురించి వివరించడం జరిగింది. ఈ సందర్భంగా మండలం లో పాఠశాల అభివృద్ధి కి కృషిచేస్తున్న ఇద్దరు పాఠశాల యాజమాన్య కమిటీ ఛైర్మెన్ లకు సన్మానం చేయడం జరిగింది. ఆదర్శ పాఠశాల ఛైర్మెన్ శ్రీ రెడ్డి భాష చిన్న కమ్మపల్లి ఉన్నత పాఠశాల ఛైర్మెన్ ధనంజయనాయుడు గార్లను సన్మానించారు. శిక్షణ సమావేశంలో మండల విద్యాశాఖ అధికారి సుబ్రహ్మణ్యం రెడ్డి స్థానిక ఆదర్శ పాఠశాల ప్రిన్సిపాల్ ఉన్నత,ప్రాథమికోన్నత,ప్రాథమిక పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, అన్ని పాఠశాలల యాజమాన్య కమిటీ సభ్యులు మండల కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

### విద్యాహక్కు చట్టం అమలుకు

## పాఠశాల యాజమాన్య కమిటీ కృషి చేయాలి

సిద్దవటం, జనవరి 2, ప్రభాతవార్త:




విద్యాహక్కు చట్టం అమలుకు పాఠశాల యాజమాన్య కమిటీ (ఎస్ఎంసీ) ఛైర్మన్ మరియు ప్రధానోపాధ్యాయులకు ఒక రోజు ఓరియంటేషన్ శిక్షణ కార్యక్రమం జరిగింది. ఈ శిక్షణ కార్యక్రమానికి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎం.శ్రీరాములు అధ్యక్షతన జరిగింది. శిక్షణ కార్యక్రమానికి కోర్సు డైరెక్టర్‌గా ఎంఈవో విలియం రాజు, ముఖ్య అతిథిగా మరొక ఎంఈవో-2 అరుణ విచ్చేశారు. ఈ సందర్భంగా కోర్సు డైరెక్టర్ మరియు ఎంఈవో విలియం రాజు మాట్లాడుతూ విద్యాహక్కు చట్టం 2009 ప్రకారం ప్రతి ప్రభుత్వ పాఠశాలలో నెలకొకసారి పాఠశాల యాజమాన్య కమిటీ సమావేశం తప్పనిసరిగా నిర్వహించాలన్నారు. ఈ సమావేశంలో విద్యార్థుల ప్రగతి గురించి ఇంకా పాఠశాలలో నిర్వహించే అన్ని కార్యక్రమాల గురించి పాఠశాలకు విడుదలైన నిధుల గురించి చర్చించి తగు నిర్ణయం తీసుకోవాలన్నారు. ఎంఈవో-2 అరుణ మాట్లాడుతూ పాఠశాల యాజమాన్యం కమిటీ ప్రతి ఏడాది పాఠశాల అభివృద్ధి ప్రణాళికను తయారు చేసుకోవాలన్నారు. పిల్లల నమోదు చదువు కొనసాగించడం హాజరు సంబంధించిన విషయాలను ప్రణాళికలో పొందుపరిచి వాటిని ఆచరణలో పెట్టేందుకు ప్రత్యేక వ్యూహాలను అందులో పొందుపరచాలన్నారు. సభా అధ్యక్షులు ఎం.శ్రీరాములు మాట్లాడుతూ పాఠశాల యాజమాన్య కమిటీ ఛైర్మన్ మరియు ప్రధానోపాధ్యాయులు పాఠశాల అభివృద్ధికి పాటుపడాలన్నారు. ఏ పథకం అయినా విజయవంతంగా అమలు చేసి అనుకున్న ఫలితాలు సాధించాలంటే ప్రజల భాగస్వామ్యం చాలా అవసరమన్నారు. జిల్లా రీసోర్సు పర్సన్ డీఆర్పీ డా.మామిడి బాబు మాట్లాడుతూ పాఠశాల అభివృద్ధిలో ప్రజల తల్లిదండ్రుల పాఠశాల యాజమాన్య కమిటీ సభ్యుల ఉపాధ్యాయులు భాగస్వామ్యాన్ని పెంచడానికి పాఠశాల సామాజిక తనిఖీ అవసరమన్నారు. ఈ శిక్షణ కార్యక్రమానికి మండల రీసోర్సు పర్సన్లుగా ఎస్.ఖాదర్‌వల్లీ, బి.నగేష్, వెంకట సుబ్బయ్యలు వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో అన్ని పాఠశాలల ప్రధానోపాధ్యాయులు శ్రీరాములు, ఎస్ఎంసీ ఛైర్మన్లు, సీఆర్పీలు పాల్గొన్నారు.

## కాట్వా పీలేరు నియోజకవర్గ అధ్యక్షుడిగా పోతంశెట్టి సుధాకర్ బాబు

పీలేరు జనవరి 02 ప్రభాతవార్త :

ఆంధ్రప్రదేశ్ కాపు టీచర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ పీలేరు నియోజకవర్గ అధ్యక్షుడిగా పోతంశెట్టి సుధాకర్ బాబును ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు జిల్లా ఉపాధ్యక్షులు శెట్టి సుబ్రహ్మణ్యం తెలిపారు. ఆదివారం ఉదయం పీలేరు మెయిన్ ఉన్నత పాఠశాల నందు పీలేరు నియోజకవర్గ కాట్వ సర్వసభ్య సమావేశం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిలు గా రాష్ట్ర కోశాధికారి పోతంశెట్టి రమేష్ చిత్తూరు జిల్లా గౌరవ అధ్యక్షులు పోకల తాతయ్యలు పాల్గొన్నారు. నియోజకవర్గ ప్రధాన కార్యదర్శిగా పసుపులేటి శ్రీనివాసరావును ఆర్థిక కార్యదర్శిగా పసల సుధాకర్లను గౌరవాధ్యక్షులుగా ఎర్రంశెట్టి రామకృష్ణ లను ఎన్నుకున్నట్లు వారు తెలిపారు. కాపు విద్యార్థుల భవిష్యత్తును వారి విద్యను ప్రోత్సహించడానికి తగు ప్రోత్సాహకాలను అందజేయనున్నట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కోశాధికారి చీళ్ళ రెడ్డప్ప జిల్లా నాయకులు ఎర్రం శెట్టి వెంకటరమణ సద్దల కళావతి పట్టణ బలిజ ప్రముఖులు పాల్గొన్నారు.

## 6న నిరాహార దీక్షకు తరలి రావాలి

వేంపల్లి, జనవరి 2, ప్రభాతవార్త :

కడప కలెక్టరేట్ వద్ద ఈనెల 6న నిర్వహించే నిరాహార దీక్షకు భవన నిర్మాణ కార్మికులు తరలి రావాలని ఏఐటీయూసి నాయకులు కోరారు. వేంపల్లి లో గురువారం కరపత్రాలను విడుదల చేశారు. కార్మికులు తరలి వచ్చి జయప్రదం చేయాలని వారు కోరారు.



## వేర్వేరు రోడ్డు ప్రమాదాల్లో ఆరుగురికి గాయాలు

మదనపల్లెక్రైం, జనవరి 2 ప్రభాతవార్త :

వేర్వేరు రోడ్డు ప్రమాదాల్లో ఆరుగురు గాయపడిన సంఘటన గురువారం జరిగింది. బాధితుల కథనం మేరకు వివరాలిలా వున్నాయి. మదనపల్లె మండలం వలసపల్లి ఇండస్ట్రియల్ ఎస్టేట్‌లోని గ్రానైట్‌ఫ్యాక్టరీలో పనిచేస్తున్న ధీరజ్ (25), కరుణ్ (23), ఆపస్ (24)లు స్వంతపనిపై ద్విచక్రవాహనంలో మదనపల్లె పట్టణంకు విచ్చేసి తిరిగి ఫ్యాక్టరీ వద్దకు వెళ్లుతుండగా బసినికొండ సమీపంలో ఆటోఢీకొంది. ప్రమాదంలో ముగ్గురు గాయపడ్డారు. అలాగే పట్టణంలోని బికెపల్లి కాలనీకి చెందిన ఫిరోజ్ (23) ద్విచక్రవాహనంలో పుంగనూరు రోడ్డుపై వెళ్లుతుండగా మున్సిపల్ ఆర్టీ వద్ద గుర్తుతెలియని వాహనం ఢీకొంది. మదనపల్లె బుగ్గకాలువలో నివాసం వున్న నరసింహులు (40) ట్రాక్టర్ తీసుకుని నిమ్మనపల్లి వెళ్లుతుండగా, మర్రిబండ వద్ద కారు అడ్డురావటంతో అదుపుతప్పి బోల్తా పడింది. కురబలకోట మండలం అంగళ్లు పంచాయితీ చేనేతనగర్‌కు చెందిన గంగుల్‌రెడ్డి (56) ద్విచక్రవాహనంలో గుర్రంకొండకు వెళ్లి తిరిగి వస్తుండగా ముదివేడు టోల్‌ప్లాజా వద్ద కారు ఢీకొంది. గాయపడిన వీరందరిని మదనపల్లె ఆసుపత్రికి తరలించి చికిత్సలు చేయిస్తున్నారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## నిరాహార దీక్షకు తరలి రావాలి

కొండాపురం, జనవరి 2, ప్రభాతవార్త :

కడప లోని కలెక్టర్ కార్యాలయం వద్ద ఈనెల 6న నిర్వహించ నున్న నిరాహార దీక్షకు భవన నిర్మాణ కార్మికులు తరలి రావాలని ఏఐటీయూసి కొండాపురం మండల ప్రధాన కార్యదర్శి వెంకట రమణ, సుబ్బారావు, ప్రసాద్ పిలుపునిచ్చారు. ఈ మేరకు కొండాపురం లో గురువారం కరపత్రాలు విడుదల చేశారు. ఎన్నికలలో కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు భవన నిర్మాణ సంక్షేమ బోర్డు పునః ప్రారంభించాలని ఆన్నారు. 50 లక్షల మంది భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ ప్రయోజనాలు నెరవేరలేదని ఆన్నారు.

## రేషన్ దుకాణాలకు దరఖాస్తులు చేసుకోండి

కొండాపురం, జనవరి 2, ప్రభాతవార్త :

కొండాపురం మండలంలో ఖాళీగా వున్న 36 రేషన్ దుకాణాలకు డీలర్లను ప్రభుత్వం నియమిస్తోందని, ఆసక్తి గలవారు దరఖాస్తులు చేసుకోవాలని తహసీల్దార్ గుర్రప్ప తెలిపారు. 18 నుండి 40 ఏళ్ల వయసు కలిగి, ఇంటర్ విద్యార్హత కలిగిన అభ్యర్థులు ఈ నెల 8వ తేదీ లోపు దరఖాస్తులు చేసువాలని ఆయన చెప్పారు.

**పాస్‌పోర్టు పోయినది**

మించల సుప్రజ భర్త ప్రసాద్, చెర్లోపల్లి (గ్రామం), చిట్వేలి (మండలం), అన్నమయ్య (జిల్లా), ఏ.పి, ఇంటి నుండి జిరాక్స్ కొరకు చిట్వేలి కి ప్రయాణిస్తుండగా నా కవరు అందులోని పాస్‌పోర్టు నెంబరు: V5418094 పోయినది. దొరికిన వారు 6304213273 ఈ నెంబరుకి తెలుపగలరు.

**పాస్‌పోర్టు పోయినది**

పోనగాని మంగమ్మ భర్త పాపయ్య , చెర్లోపల్లి (గ్రామం), చిట్వేలి (మండలం), అన్నమయ్య (జిల్లా), ఏ.పి, ఇంటి నుండి జిరాక్స్ కొరకు చిట్వేలి కి ప్రయాణిస్తుండగా నా కవరు అందులోని పాస్‌పోర్టు నెంబరు: M7922454 పోయినది. దొరికిన వారు 8555836655 ఈ నెంబరుకి తెలుపగలరు.

1, ayesha d/o pathan mehdi basheer khan resident of D.NO. 8/8 saiva pura street YSR kadapa district AP 56001have changed by name to PHATAN AYESHA KHANAM for all future purposes. Mohammad Rafiq Khan s/o late phatan hassan khan resident at D.NO. 8/8 saiva pura street YSR kadapa district AP 516001 have changed by name to PHATAN MOHAMMED RAFIQ KHAN for all future purposes.

## అపాస్ క్యాలెండర్‌ను ఆవిష్కరించిన ఎంఈఓ



**లక్కిరెడ్డిపల్లి : జనవరి 02 ప్రభాత వార్త**

ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయ సంఘం లక్కిరెడ్డిపల్లి మండల శాఖ క్యాలెండర్‌ను స్థానిక జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో గురువారం మండల విద్యాశాఖ అధికారి యం.చక్రేనాయక్ ఆవిష్కరిచారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అపాస్ దయ నందిని మరియు కాలమానిని చాలా బాగున్నాయని దేశభక్తిని పెంపొందించే విధంగా ఉన్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు రామకృష్ణ , వేణుమాధవ్ రాజు, జిల్లా కార్యదర్శి బాలరాజు, జిల్లా ఉపాధ్యక్షులు నాగులయ్య, జిల్లా మీడియా ఇన్చార్జ్ కే వెంకటేశ్వర్లు, సాయి చరణ్ యాదవ్, మల్లయ్య, ఉపాధ్యాయులు కృష్ణమూర్తి నాయక్, శంకరయ్య, నారాయణ నాయక్, రవి తదితర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## విద్యా కమిటీకి ఒక్కరోజు శిక్షణ



**వీరబల్లి, జనవరి 2, ప్రభాతవార్త:**

మండలంలోని పాఠశాలల విద్య కమిటీ సభ్యులకు మరియు ఉపాధ్యాయులకు ఒక్కరోజు శిక్షణ కార్యక్రమాన్ని గురువారం మండల కేంద్రంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించడం జరిగింది. ఈ శిక్షణ కార్యక్రమం ఎంఈఓల ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాలల అభివృద్ధి పనితీరు వంటి కార్యక్రమాలను సభ్యులకు తెలిపినట్లు ఎంఈఓ చెప్పారు. ఈ శిక్షణ కార్యక్రమం ఉదయం నుండి సాయంకాలం వరకు నిర్వహించారు. ఉపాధ్యాయులు పాఠశాల కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాల అభివృద్ధికి తోడ్పడాలి



**లక్కిరెడ్డిపల్లి : జనవరి 02 ప్రభాతవార్త**

ప్రతి ఒక్కరూ గ్రామాల అభివృద్ధికి తోడ్పడాలని జిల్లా పంచాయతీ అధికారి బాలకృష్ణారెడ్డి పేర్కొన్నారు. గురువారం మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ సద్దల అహల్య అధ్యక్షతన జరిగిన గ్రామసభకు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జనన, మరణ, కుల, ఆదాయ ధ్రువీకరణ పత్రాలు ఆలస్యం కాకుండా త్వరితగిన ప్రజలకు అందించాలన్నారు. అనంతరం గ్రామపంచాయతీ కార్యాలయంలోని రికార్డులను తనిఖీ చేశారు. టౌన్ పరిధిలోని పొడి చెత్తను తడి చెత్తను వేరు చేసేలా చర్యలు చేపట్టాలని సిబ్బందికి సూచించారు. గ్రామాల్లోని విద్యుత్ దీపాలు, ఇతర సమస్యలను గుర్తించి పరిష్కరించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రెడ్డయ్య, విస్తరణ అధికారి ఉషారాణి, ఉపసర్పంచ్ రాజారెడ్డి, పంచాయతీకార్యదర్శి సుదర్శన్‌రెడ్డి, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## శాశ్వత భూ సమస్య పరిష్కారానికే రెవెన్యూ సదస్సులు

**లక్కిరెడ్డిపల్లి : జనవరి 02 ప్రభాత వార్త**



మండల పరిధిలోని అనంతపురం గ్రామంలో గురువారం రెవెన్యూ సదస్సు నిర్వహించారు. ఈ సదస్సుకు ముఖ్య అతిథిగా ఆర్డీవో శ్రీనివాస్ హాజరయ్యారు. అనంతరం ఆర్డీవో శ్రీనివాస్ మాట్లాడుతూ జిల్లాలో భూ సమస్యలు అధికంగా ఉన్నాయని అందుకే రెవెన్యూ సదస్సులు నిర్వహించడం జరుగుతోందని ఇందులో వచ్చిన అర్జీలను ఎప్పటికప్పుడు పరిష్కరించేందుకు అధికారులు కృషి చేస్తున్నారన్నారు. మండల టీడీపీ యువ నాయకుడు మదన్ మోహన్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం రెవెన్యూ సదస్సులను ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిందని గతంలో జరిగిన భూ అవతవకలపై విచారణ జరిపి నిజమైన లబ్ధిదారులకు అధికారులు న్యాయం చేయాలని ఇది ప్రజల ప్రభుత్వంని ప్రజలకు ఎలాంటి సమస్యలు లేకుండా చూడడం అధికారుల బాధ్యత అని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల తహసిల్దార్ శ్రీనివాసులు, మండల టిడిపి యువ నాయకులు మదన్ మోహన్, రెవెన్యూ, సచివాలయం సిబ్బంది, గ్రామ నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.

## పెద్దినేనికాల్వలో రెవిన్యూ సదస్సులు

**సుండుపల్లి, జనవరి02,,ప్రభాతవార్త:**



రైతుల భూ సమస్యలు కోసమే సదస్సును ప్రభుత్వం ఏర్పాటు చేస్తుందని పెద్దినేనికాల్వ సచివాలయంలో జరిగిన రెవిన్యూ సదస్సులో మండల స్పెషల్ ఆఫీసర్ జయరాముడు పేర్కొన్నారు. బుధవారం మండలంలోని పెదినేని కాలువ గ్రామ సచివాలయంలో రెవెన్యూ సదస్సు నిర్వహించారు ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాలు ప్రకారం గ్రామంలో సదస్సు నిర్వహించామన్నారు. రైతుల భూ సమస్యలను పరిష్కరించుకోవాలని తెలిపారు భూ సమస్యలపై అప్పటికి అప్పుడే కొన్ని సమస్యలు పరిష్కరిస్తారని ఈ అవకాశాన్ని రైతు లు సద్వినియోగం చేసు కోవాలన్నారు అనంతరం డీప్యూటీ తాసిల్దార్ రెడ్డెన్న మాట్లాడుతూ సదస్సులో 32 అర్జీలు వచ్చాయాని భూమి పాస్ పుస్తకాల మొటేషన్ కోసం డీకేటి భూముల ఆన్లైన్ బాగా పరిష్కారాలు పలు భూ సమస్యలపై దరఖాస్తు చేసుకున్నట్లు ఆయన తెలియజేశారు ఈ కార్యక్రమంలో తహసీల్దార్ దైవాదీనం డిప్యూటీ తహసీల్దార్, రెడ్డన్న సర్వేయర్ వెంకటసుబ్బయ్య సబ్ రిజిస్టర్ ఆఫీస్ సాయికుమార్ వీఆర ఓ ప్రసాద్ సంబంధిత శాఖల అధికారులు విలేజ్ సర్వేయర్ పలువురు అధికారులు రైతులు పాల్గొన్నారు.

## చెరువుల అభివృద్ధిపై దృష్టి సారించండి

**తంబళ్లపల్లె జనవరి 2 ప్రభాతవార్త ః**

మండలంలోని చెరువుల అభివృద్ధికి ఆయకట్టు చైర్మన్లు, టి సి మెంబర్లు కృషి చేయాలని ఆయకట్టు చెరువుల సంఘం ఉపాధ్యక్షుడు ఆదిరెడ్డిని తంబళ్లపల్లి ఇంచార్జ్ దాసరిపల్లి జయచంద్ర రెడ్డి సూచించారు. గురువారం పార్టీ కార్యాలయంలో ఆదిరెడ్డి తన అనుచరులతో జయ చంద్రారెడ్డిని కలిసి తంబళ్లపల్లి మండలంలోని పలు చెరువులు ఆయకట్టులో కాలువలు నిర్మాణాలు, చెరువు కట్టల బలోపేతం, తూముల మరమ్మతులు ఇంకా పలు సమస్యలు ఉన్నాయని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి నిధులు విడుదల చేయించాలని కోరారు. దీనిపై జేసీఆర్ స్పందిస్తూ పెద్దేరు ప్రాజెక్టుతో పాటు తంబళ్లపల్లె చెరువుల మరమ్మత్తులు కు అధిష్టానం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తానన్నారు. ఆయన వెంట శివరాం, కృష్ణమూర్తి, టిడిపి నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.



## మండల ప్రత్యేక ఆహ్వానితుడు చిన్నరెడ్డి కన్నుమూత

**తంబళ్లపల్లె జనవరి 2 ప్రభాతవార్త ః**

తంబళ్లపల్లె మండల పరిషత్ ప్రత్యేక ఆహ్వానితుడు దయ్యాల చిన్న రెడ్డి గురువారం గుండెపోటుతో ఆకస్మిక మృతి చెందారు. ఆయన మృతికి మండల అభివృద్ధి అధికారి ఉపేందర్ రెడ్డి, వైకాపా మండల అధ్యక్షుడు చౌడేశ్వర, ఎంపీపీ అనసూయ నారాయణరెడ్డి, కో ఆప్షన్ మెంబర్ జమాల్ బాషా, ఉపాధ్యక్షుడు కోటిరెడ్డి, కరీం, సర్పంచుల సంఘం అధ్యక్షుడు సుధాకర్ రెడ్డి, టీచర్ రెడ్డప్ప రెడ్డి, మండలంలోని ఎంపీటీసీలు, సర్పంచులు, వాటర్షెడ్ చైర్మన్లు, సింగల్ విండో సభ్యులు, వైకాపా నాయకులు, కార్యకర్తలు సంతాపం ప్రకటించారు. చిన్నరెడ్డి ప్రస్తుత ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథ్ రెడ్డి ప్రధాన అనుచరుడుగా మాజీ ఎమ్మెల్యే కలిచర్ల ప్రభాకర్ రెడ్డి సన్నిహితుడుగా మొలకలచెరువు మార్కెట్ కమిటీ మెంబర్ గా, కన్నెమడుగు ఉపసర్పంచిగా నేడు మండల ప్రత్యేక ఆహ్వానితుడిగా నిస్వార్ధ ప్రజాసేవ చేసి ప్రజల మన్ననలు పొందిన నాయకుడని కొనియాడారు. ఆయన మృతి వైకాపా కు తీరని లోటని పలువురు నాయకులు తెలిపారు.

## విద్యాభివృద్ధికి ఈ శిక్షణ తరగతులే దోహదం

**తంబళ్లపల్లె జనవరి 2 ప్రభాతవార్త ః**



మండలంలోని 69 పాఠశాలల అభివృద్ధికి హెడ్మాస్టర్లు, పాఠశాల కమిటీ చైర్మన్‌లకు ఇచ్చే శిక్షణ తరగతులు భవిష్యత్తులో దోహదపడతాయని ఎంఈఓ త్యాగరాజు సూచించారు. గురువారం ఎమ్మార్సీ లో హెడ్మాస్టర్లకు స్కూల్ కమిటీ చైర్మన్‌లకు విద్యార్థుల విద్య అభివృద్ధి పై రిసోర్స్ పర్సన్లు సత్యనారాయణ రావు, సాంబశివ, రామచంద్రారెడ్డి లు శిక్షణ ఇచ్చారు. ఈనెల మూడవ తేదీ నుండి ఆరో తేదీ వరకు పాఠశాల స్థాయిలో ఈ శిక్షణ తరగతులు నిర్వహించనున్నట్లు ఎంఈఓ త్యాగరాజు తెలిపారు. ఈ శిక్షణ కార్యక్రమంలో ఎంఈఓ 2 నాగ సుబ్బరాయుడు, ఎమ్మార్పీలు సుధాకర్, బాల కృష్ణ పాఠశాల కమిటీ చైర్మన్‌లు, హెడ్మాస్టర్లు పాల్గొన్నారు.

## సేంద్రీయ వ్యవసాయానికి ఐటీసి వెన్నుదన్ను

**పీలేరు జనవరి 02 ప్రభాతవార్త ః**



సేంద్రీయ వ్యవసాయ రైతులకు ఐటిసి సంస్థ వెన్నుదన్నుగా నిలిచేందుకు ముందుకు వచ్చింది. ఈ మేరకు వారు పీలేరు నియోజకవర్గం పరిధిలో ప్రకృతి సేంద్రియ వ్యవసాయం సాగు చేస్తున్న రైతుల వివరాలు సేకరిస్తోంది. అందులో భాగంగా కెవి పల్లె మండలం, నూతనకాల్వకు చెందిన శివ అనే రైతు ప్రకృతి వ్యవసాయ పద్ధతుల్లో మామిడి పండిస్తున్న విషయాన్ని పీలేరుకు చెందిన ప్రముఖ ప్రకృతి వ్యవసాయ నిపుణుడు బోదేషావలి ద్వారా తెలుసుకున్న ఐటిసి సంస్థ దక్షిణ భారత ఎఫ్పిఓల అభివృద్ధి మేనేజర్ పురుషోత్తం, ఖీబ్రెడ్స్ఖీ ఎన్టీఓ సీనియర్ మేనేజర్ భోజిరాజుతో కలిసి గురువారం శివ వ్యవసాయక్షేత్రాన్ని పరిశీలించారు. పురుషోత్తం మాట్లాడుతూ సేంద్రీయ ఉత్పత్తులకు మార్కెట్లో బాగా డిమాండ్ ఉన్నప్పటికీ తగినంతగా లభ్యత లేకపోవడంతో చాలా మంది రసాయనిక ఉత్పతులనే వాడుతున్నారన్నారు. వారందరికీ సేంద్రీయ ఉత్పత్తులను అందుబాటులోకి తేవాలన్న లక్ష్యంతో తమ సంస్థ సేంద్రీయ వ్యవసాయాన్ని ప్రోత్సహిస్తోందన్నారు. పీలేరు నియోజకవర్గంలో ఇటువంటి రైతులను గుర్తించే బాధ్యతను బోదేషావలికి చెందిన ఎన్టీఓ ఖీఆర్యాట్ సంస్థకు అప్పగించినట్లు తెలిపారు. ఆసక్తి గల రైతులు బోదేషావలిని 9703635827 నెంబరులో సంప్రదించాలన్నారు. త్వరలో ప్రారంభం కానున్న మామిడి సీజన్ నుంచే పీలేరులో తమ కార్యకలాపాలు మొదలుపెట్టనున్నట్లు పురుషోత్తం తెలియజేశారు.

## శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి దర్శించుకున్న చిత్తూరు ఎమ్మెల్యే

**బ్రహ్మంగారిమఠం జనవరి 02 ప్రభాతవార్త ః**



ప్రముఖ పుణ్యక్షేత్రమైన భూత భవిష్యత్ వర్తమాన కలజ్ఞాని శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వాములవారిని చిత్తూరు ఎమ్మెల్యే గురజాల జగన్మోహన్ సతి సమేతంగా మరియు చిత్తూరు ఎమ్మెల్సీ దొరబాబు, చూడ చైర్మన్ కటారి హేమలత, వారి కుటుంబ సభ్యులు దర్శించుకున్నారు. వీరికి ఆలయ ఫిట్ పర్సన్ శంకర్ బాలాజీ మేనేజర్ ఈశ్వరయ్య చారి, పూర్వపు మఠాధిపతి కుమారుడు శ్రీ దత్తాత్రేయ స్వామి ఆలయ మర్యాదలతో ప్రత్యేక స్వాగతం పలికి ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు అందజేశారు. అలాగే శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి ఫోటోలు స్వామివారి రాసిన కాలజ్ఞానం పత్రులను చరిత్ర పుస్తకాలను వారికి అందజేశారు. అనంతరం జగన్మాత శ్రీ ఈశ్వరి దేవి అమ్మవారిని దర్శించుకున్నారు. ఆయనను మండల తెలుగుదేశం అధ్యక్షుడు చెన్నుపల్లి సుబ్బారెడ్డి, తెలుగుదేశం నాయకులు సాంబశివారెడ్డి, పూజ శివ యాదవ్, నన్నేపురి శ్రీను, కలుసుకోవడం జరిగినది.

## ఓపెన్ ఫోరంపై సమీక్షా సమావేశం



**బద్వేలు అర్బన్, జనవరి 2 ,ప్రభాతవార్త**

బద్వేలు మున్సిపాలిటీ కార్యాలయంలో గురువారం మున్సిపల్ కమిషనర్ నరసింహారెడ్డి ఆధ్వర్యంలో పట్టణ ప్రణాళిక అధికారులు, ప్లానింగ్ సెక్రటరీ లతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన వారిని ఉద్దేశించి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు ప్రతి శుక్రవారం పురపాలక కార్యాలయం నందు పట్టణ ప్రణాళిక విభాగముకు సంబంధించి ఓపెన్ ఫోరం సమావేశం నిర్వహించబడునని తెలిపారు. ఇందులో భాగంగా నేడు మున్సిపాలిటీ కార్యాలయ ఆవరణలో సమావేశం జరుగుత్ను దన్నారు. సమావేశంలో భవన నిర్మాణ అనుమతులకు సంబంధించిన ఇబ్బందులు గానీ, సందేహాలు గానీ నివృత్తి చేసుకోవచ్చున్నారు. అంతే గాకుండా పట్టణ అభివృద్ధి కొరకు మీచే తగు సూచనలు స్వీకరించడం జరుగుతుందన్నారు. కావున పట్టణ ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. అలాగే మున్సిపాలిటీ పరిధిలోని నాలుగు రోడ్లలో మార్జిన్ ల మీదకు వచ్చేలా స్టెప్స్ రేకుల షెడ్డు డ్రైనేజీలపై అక్రమ కట్టడాలు కట్టిన వారు స్వచ్ఛందంగా మూడు రోజుల లోపల స్వచ్ఛంధంగా తొలగించుకోవాలని, లే నియెడల పురపాలక సిబ్బంది ద్వారా తొలగించడం జరుగుతుందని తెలిపారు. పురపాలక పరిధిలో అనుమతులు లేకుండా ఎలాంటి కట్టడాలు కట్టరాదని, అనుమతి పత్రం పొందిన తర్వాత మాత్రమే నిర్మాణాలు చేసుకోవచ్చున్నారు. ఈ కార్యక్రమంలో టౌన్ ప్లానింగ్ ఆఫీసర్ సతీష్, టి.పి.బి.ఓ లు ప్లానింగ్ సెక్రటరీ లు మరియు పట్టణ ప్రణాళిక సిబ్బంది పాల్గొన్నారు.

## నిరుద్యోగ యువతను మోసగించిన ప్రభుత్వం

**వేంపల్లి, డిసెంబరు 5, ప్రభాతవార్త :**



రాష్ట్రంలో నిరుద్యోగ యువతను కూటమి ప్రభుత్వం మోసగించిందని ఏపీసిసి ముఖ్య అధికార ప్రతినిధి ఎన్. తులసిరెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. వేంపల్లిలో గురువారం ఆయన విలేకర్లతో మాట్లాడారు. టిడిపి కూటమి ప్రభుత్వం నిరుద్యోగ యువతను నమ్మించి మోసగించడం భావ్యం కాదన్నారు. గత ఎన్నికల్లో టిడిపి కూటమి అధికారంలోకి వచ్చేదానికి ప్రధాన కారణం సూపర్ సిక్స్ హామీలు అని ఆయన గుర్తు చేశారు. అందులో యువతకు సంబంధించి 20 లక్షల ఉద్యోగాలు కల్పిస్తామని, నెలకు రూ 3 వేల నిరుద్యోగ భృతి ఇస్తామని, మెగా డీఎస్సీ నిర్వహిస్తామని హామీ ఇచ్చారన్నారు. హామీలను యువత నమ్మిందని, మూకుమ్మడిగా టిడిపి కూటమికి ఓట్లు వేశారన్నారు. టిడిపి కూటమి అధికారంలోకి వచ్చాక హామీలను విస్మరించిందన్నారు. ఇరవై లక్షల ఉద్యోగాల కల్పన దిశగా ప్రభుత్వం తక్షణం అడుగులు వేయాలని, నిరుద్యోగ భృతిని ఈ జనవరి నెల నుంచి అయినా అమలు చేయాలని, .మెగా డియస్సీకి వెంటనే షెడ్యూల్ ప్రకటించి 16,347 ఉపాధ్యాయ ఖాళీలు భర్తీ చేయాలని ఆయన డిమాండ్ చేశారు.

## బెస్ట్ స్కూల్ కమిటీ చైర్మన్‌గా కోట రమేష్ నాయుడు

**కలకడ జనవరి 02 ప్రభాతవార్త ః**



స్కూల్ కమిటీ బెస్ట్ చైర్మన్‌గా రమేష్ నాయుడును ఎన్నుకున్నట్లు ఎంఈఓ మునీంద్రనాయక్ తెలిపారు. మండల కేంద్రమైన కలకడ ఆదర్శ పాఠశాలలో స్కూల్ కమిటీ చైర్మన్‌గా కోట రమేష్ నాయుడు ఎన్నికైనప్పటి నుండి నేటి వరకు పాఠశాల అభివృద్ధికి తన వంతు కృషి చేస్తూ అందరి మన్ననలు పొందుతూ ఆదర్శ పాఠశాలను జిల్లాలో ఆదర్శవంతంగా తీర్చిదిద్దడానికి తన సాయి శక్తుల కృషి చేస్తున్నట్లు ఎంఈఓ కొనియాడారు. తన సొంత నిధులతో పాఠశాల అభివృద్ధికి పాటుపడుతున్న చైర్మన్ కోట రమేష్ నాయుడును, ఎంఈఓ మునీంద్ర నాయక్ కోన జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు మోడం చంగల్ రాయుడు పాఠశాల ఉపాధ్యాయులు ఘనంగా సన్మానించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ పాఠశాలలో తన సొంత ఇల్లు లాగా, విద్యార్థులను తన కన్న బిడ్డల వలె చూసుకుని వారికి కావలసిన సౌకర్యాలను సమకూర్చడానికి తన సొంత డబ్బులే కాకుండా రాష్ట్ర ప్రభుత్వాన్నిధులను కూడా తెప్పించి పాఠశాల అభివృద్ధికి అహర్నిశలు కృషి చేసి పాటుపడతారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

## హిందూశ్మశాన అభివృద్ధికి కృషి చేస్తా



**మదనపల్లె, జనవరి 2 ప్రభాతవార్త :**

హిందూ స్మశాన వాటిక అభివృద్ధి కోసం కృషి చేస్తానని ఎమ్మెల్యే షాజహాన్ బాషా తెలిపారు. నిమ్మనపల్లె రోడ్డు రామాచార్లపల్లె వద్ద మాజీ సైనికుల డివి జన్‌సంఘం అధ్యక్షులు కంచెర్ల శ్రీనివాసులునాయుడు ఆధ్వర్యంలో హిందూ స్మశానవాటిక వద్ద నిర్వహించిన కార్యక్రమంలో ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే స్మశాన వాటిక అభివృద్ధికి తనవంతుగా రూ.లక్ష విరాళం ప్రకటించారు. ఎమ్మెల్యే స్ఫూర్తితో పట్టణంలోని పలువురు రూ.5లక్షల వరకు దాతలు విరాళాలు ప్రకటించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ హిందూ స్మశాన వాటిక కోసం ప్రభుత్వం కేటాయించిన స్థలంలో అభివృద్ధికోసం మాజీ సైనికుడు కంచెర్ల శ్రీనివాసులు నాయుడుచేసిన కృషి పట్ల అభినందించారు. అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో స్మశాన వాటికలో షెడ్డు నిర్మాణం కోసం ఎమ్మెల్యే భూమిపూజ నిర్వహించారు. ఈకార్యక్రమంలో నాయకులు ఆర్‌జె.వెంకటేష్, నవీన్‌చౌదరి, కత్తి లక్ష్మన్న, బాలప్ప, వెంకటరమణ, జేసిబి వేణు, చిన్నమహేష్, విజయమ్మ, బసినికొండ ప్రజలు పాల్గొన్నారు.

## వెలుగు ప్రత్యేక పాఠశాలలో అన్నదానం

**మదనపల్లె, జనవరి 2 ప్రభాతవార్త :**



పట్టణ సమీపంలోని అమ్మచెరువుమిట్ట వద్ద గల వెలుగు ప్రత్యేక పాఠశాలలో గురువారం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. శ్రీక్రిష్ణగ్రూప్ అధినేత శశిధర్‌రావు, కోడలు హిమజ పుట్టినరోజు సందర్భంగా వెలుగు పాఠశాల, వృద్ధాశ్రమంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. వెలుగుస్కూల్ సెక్రటరీ ఎం.ఉదయ్‌మోహన్‌రెడ్డి ఆధ్వర్యంలో కేక్‌కట్‌చేసి వృద్ధులకు, పిల్లలకు పంచిపెట్టారు. ఈకార్యక్రమంలో గంగా బోర్‌వెల్స్ రమేష్, వెలుగు కన్వీనర్ భాగ్యలక్ష్మి, సోషల్‌వర్కర్ గీతా, సిబ్బంది పాల్గొన్నారు.

## ఎమ్మెల్యేచే మొక్కలు పంపిణీ



**మదనపల్లె, జనవరి 2 ప్రభాతవార్త :**

పట్టణంలోని బర్మార్‌రోడ్డు సాయిబాబ ఆలయం వద్ద జనసేన పార్టీ నాయకులు శ్రీరామ రామాంజనేయులు ఆధ్వర్యంలో గురువారం ఎమ్మెల్యే షాజహాన్‌బాషా 2025మొక్కలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సేవా కార్యక్రమాల్లో ప్రత్యేక గుర్తింపు పొందిన జనసేన పార్టీ నాయకులు రామాంజనేయులు వారం రోజుల క్రితం ఏరియా ఆసుపత్రిలో వంద యూనిట్ల రక్తాన్ని దాతల ద్వారా అందించారని, నియోజకవర్గంలో 25వేల మొక్కలు నాటేందుకు ముందుకు రావడం అభినంద నీయమన్నారు. మొక్కలు నాటే కార్యక్రమంలోయువత పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ గాంధీ, నాయకులు బాబునాయుడు, విజయమ్మ, హరిబాబు, జగదీష్, శ్రీరామ వినోద్, నవీన్‌చౌదరి, జేసిబి వేణు, రఘుపతినాయుడు, మల్లికార్జుననాయుడు తదితరులు పాల్గొన్నారు.

## దాదంవారిపల్లెలో రెవెన్యూ సదస్సు



**కురబలకోట, జనవరి 2 ప్రభాతవార్త :**

తంబళ్ళపల్లె నియోజకవర్గం కురబలకోట మండలంలోని దాదంవారిపల్లెనలో గురువారం రెవెన్యూ సదస్సు నిర్వహించారు. ఈ సదస్సుకు టిడిపి జిల్లా బిసిసెల్ అధ్యక్షులు పి.సురేంద్రయాదవ్ పాల్గొన్నారు. ఈ సమావేశంలో సురేంద్రయాదవ్ మాట్లాడుతూ రెవెన్యూ అధికారులు గత ప్రభుత్వంలో భూకబ్జాలకు పాల్పడిన భూములకు సంబంధించి, గ్రామంలో ఉన్న భూ సమస్యలపై రెవెన్యూఅధికారులు పరిష్కరించాలని తెలిపారు. పలు రెవెన్యూ సమస్యలపై ప్రజలు, రైతులు అర్జీలను అందజేయడం జరిగింది.

## ఐక్యతతోనే అభివృద్ధి సాధ్యం

**చిట్వేలి, జనవరి 2,ప్రభాతవార్త :**

వెనుకబడిన వర్గాలు ఐక్యతగా ఉండడం వల్లే అభివృద్ధి పొందవచ్చని వైసీపీ నాయకులు చిట్వేలి గ్రామ ఉపసర్పంచ్ ఉమామహేశ్వర్ రెడ్డి అన్నారు. గురువారం బ్రాహ్మణ వీధి, పాత చిట్వేలి, కేఎస్ అగ్రహారం గ్రామాలలో నివాసం ఉంటున్న అగ్నికుల క్షత్రియ, వన్నీ కుల క్షత్రియ, పల్లి రెడ్డి, పల్లి కాపు, వన్నీ రెడ్డి వర్గాలకు చెందిన సుమారు 1500 కుటుంబాల యువత ఆధ్వర్యంలో తయారు చేయబడ్డ యూనియన్ క్యాలెండర్ ను ఉపసర్పంచ్ ఉమామహేశ్వర్ రెడ్డి, ఎమ్మార్వో మోహన్ కృష్ణ ఆయా కార్యాలయాలలో ఆవిష్కరించారు. ఐక్యతగా ఉండి అభివృద్ధిని సాధించాలని వారు సూచించారు. ఈ కార్యక్రమంలో కెఎస్ అగ్రహారం సర్పంచ్ ప్రసాద్ రెడ్డి, వార్డుమెంబెర్స్ యూనియన్ సభ్యులు ,పోలూరు నరసింహ, తోట వెంకటేష్,మోసాటి హరి కొండాపురం గణేష్ మరియు గ్రామ ప్రజలు మరియు యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. యూనియన్ తరపున అందరికి శుభాకాంక్షలు తెలియజేసారు.



## ముగిసిన శిక్షణ కార్యక్రమం



**యర్రగుంట్ల జనవరి 2 ప్రభాతవార్త**

జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో మండలంలోని ప్రాథమిక, ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, పాఠశాల యాజమాన్య కమిటీ సభ్యులలో ఒకరికి ఒక్కరోజు శిక్షణ కార్యక్రమం జరిగినది. ఈ కార్యక్రమం రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకొని నాలుగు దశలలో ఈ శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించనుంది. ఈ కార్యక్రమంలో ముఖ్యముగా నూతనముగా ఏర్పాటు అయిన పాఠశాల యాజమాన్య కమిటీ సభ్యుల యొక్క బాధ్యతలు విధులు విధానాలు పాఠశాలలో వారు చేయవలసిన ముఖ్యమైన పనుల గురించి కూడా తెలియజేశారు. కార్యక్రమంలో హాజరైన సభ్యులకు టీ, స్నాక్స్ మరియు మధ్యాహ్నం భోజన సదుపాయం కూడా కల్పించడం జరిగింది. ఈ శిక్షణ కార్యక్రమం అనంతరం ప్రధానోపాధ్యాయులు మరియు శిక్షణకు హాజరైన కమిటీ సభ్యులు కలిసి పాఠశాల స్థాయిలో శిక్షణ కార్యక్రమాన్ని ఏర్పాటు చేయవలసినదిగా మండల విద్యాశాఖ అధికారి తెలియజేశారు.

## అయ్యప్ప దర్శనానికి వెళ్లి భక్తుడు బుచ్చిరెడ్డి మృతి

**పెద్దమండెం జనవరి 2 ప్రభాత వార్త**

మండలంలోని బుజ్జి రెడ్డి ఇటీవల అయ్యప్ప స్వామి మాల వేసి భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించే ఇచ్చేవారు మూడు రోజుల క్రితం అయ్యప్ప స్వామి దర్శనానికి వెళ్లి అన్ని దేవాలయాలు సందర్శించి మొక్కుబడులు తీర్చుకొని తిరుగు ప్రయాణంలో గురువారం మధ్యాహ్నం తమిళనాడులోని పలని లో గుండెపోటుతో మరణించారు. ఆరోగ్యం సరిలేకున్న జ్వరం వస్తున్న వెళ్లదని కుటుంబ సభ్యులు తెలిపిన వినకుండా జ్వరంతోనే అయ్యప్ప దేవాలయానికి వెళ్లి దర్శనం చేసుకుని తిరుగు ప్రయాణంలో హఠాన్మరణం చెందడం గుండెపోటు రావడంతో రోడ్డుపై కుప్పకూలినట్లు తోటి అయ్యప్పస్వామి భక్తులు తెలిపారు అనంతరం అక్కడినుండి అంబులెన్స్‌లో స్వగ్రామానికి తీసుకొస్తున్నట్లు తోటి భక్తులు తెలిపారు. బుజ్జిరెడ్డికి భార్య పిల్లలు ఉన్నారు.

## హజరత్ మోలాలి కన్నుమూత

**పెద్దమండెం జనవరి 2 ప్రభాతవార్త**

హజరత్ మోలాలి సాహెబ్ అలియాస్ సుబహాన్ గురువారం గుండెపోటుతో మరణించారు. మోలాలి సాహెబ్ అకస్మాత్తుగా మరణించడంతో గ్రామంలో విషాద సాయలు అలుముకున్నాయి. వీరి చివరి చూపుకు కడప గురువులు వారి శిష్యులు రావడం జరుగుతుందన్నారు. మంచి గురువును కోల్పోయామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వీరికి భార్య ఇద్దరు పిల్లలు ఉన్నారు. శుక్రవారం అంత్యకయలు జరుగుతాయని వారి బంధువులు తెలిపారు.

## అవినీతికి పాల్పడిన ఏఎన్‌ఎంపై సస్పెన్షన్ వేటు

**రాయచోటి, జనవరి 2, ప్రభాతవార్త**

రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు డిసెంబర్ 31న జిల్లాలో ఎన్టీఆర్ సామాజిక భరోసా పెన్షన్లు పంపిణీ చేయడం జరిగింది. ఇందులో భాగంగా రాయచోటి మున్సిపల్ పరిధిలో పెన్షన్ల పంపిణీ సందర్భంగా అవినీతికి పాల్పడుతున్నట్లు కొంతమంది నుంచి జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి కి ఫిర్యాదులు అందాయి. ఈ విషయమై కలెక్టర్ ఆదేశాల మేరకు క్షేత్రస్థాయిలో విచారణ చేయగా రాయచోటి మున్సిపల్ పరిధిలోని మూడవ వార్డు ఏఎన్‌ఎం 100 రూపాయలు చొప్పున పెన్షనర్ల నుంచి వసూలు చేసినట్లు తేలింది. అవినీతికి పాల్పడిన సదరు ఏఎన్‌ఎంను వెంటనే సస్పెండ్ చేయాల్సిందిగా కలెక్టర్ మున్సిపల్ కమిషనర్ మరియు డిఎంహెచ్వోలకు ఆదేశాలు జారీ చేశారు. ఈ మేరకు రాయచోటి మున్సిపల్ కమిషనర్ నివేదిక ఆధారంగా సదరు ఏఎన్‌ఎం ను డిఎంహెచ్ఓ సస్పెండ్ చేయడం జరిగింది. పేదలకు ఆర్థిక భరోసా అందించే ఇటువంటి కార్యక్రమాలలో ప్రభుత్వ నియమ నిబంధనలను ఉల్లంఘించి ఎవరైనా ఇటువంటి చర్యలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని కలెక్టర్ పేర్కొన్నారు.

## పాఠశాల కమిటీ పాత్ర ఎంతో కీలకం

**రాజంపేట అర్బన్, జనవరి 2 ప్రభాతవార్త**



పాఠశాల అభివృద్ధిలో విద్యాకమిటీ ప్రజలను భాగస్వామి చేయాలని, విద్యార్థులను తీర్చిదిద్దడంలో కూడా కమిటీ కీలక పాత్ర పోషించాలని జిల్లా విద్యాశాఖ అధికారి కె.సుబ్రహ్మణ్యం పిలుపునిచ్చారు. పాఠశాల అభివృద్ధిలో ప్రజలను భాగస్వామ్యం అయ్యేలా పాఠశాలల యాజమాన్య కమిటీ చొరవ చూపాలని సూచించారు. గురువారం రాజంపేట పట్టణంలోని బాలికోన్నత పాఠశాలలో పాఠశాల యాజమాన్య కమిటీ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో విద్యా కమిటీ చైర్మన్‌లు 110 మంది,ప్రధానోపాధ్యాయులు 110 మంది హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాఠశాల విద్యార్థులు సమయపాలన పాటించకపోయిన,పాఠశాలకు రాకపోయినా,వారిని ఇంటి వద్ద చక్కగా చదివించే బాధ్యత విద్య కమిటీ తీసుకోవాలని సూచించారు. ఇందుకు తాము అన్ని విధలా సహాయ సహకారాలు అందిస్తామని తెలిపారు. జిల్లా ఉప విద్యాశాఖ అధికారి శివప్రకాష్ రెడ్డి మాట్లాడుతూ పాఠశాలలో నాణ్యమైన విద్య,అందుకు తగ్గ తరగతి గదులు గురించి పాఠశాల విద్యా కమిటీ ప్రజలకు తెలియ జెప్పాలని కోరారు. భవిష్యత్తులో పాఠశాల నిర్వహణలో విద్య కమిటీలు కీలకపాత్ర పోషించే అవకాశం ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి రఘునాథరాజు,ఎం ఆర్ సి జిలాన్ ఖాన్, తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సై నవీన్‌కు ఘన సన్మానం

**రైల్వేకోడూరు జనవరి 2 ప్రభాత వార్త:**



రైల్వేకోడూరు పట్టణంలోని ఎస్ఐగా పనిచేస్తున్న ఎస్సై నవీన్ బాబుకు కొత్త సంవత్సరం శుభాకాంక్షలును సిబ్బంది అందజేశారు. ముఖ్యంగా స్టేషన్ సిబ్బంది ఎస్ఐ వద్ద భారీ కేక్‌ను కట్ చేసి నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని అభినందనలు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో పుష్పరాజ్ సుబ్బరాజు, నరసింహ, స్వామి, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కురబలకు రాజకీయంగా ప్రాధాన్యత ఇవ్వాలి

### రాష్ట్ర అధ్యక్షులు జబ్బల శ్రీనివాసులు

**మదనపల్లె, జనవరి 2 ప్రభాతవార్త :**



కూటమి ప్రభుత్వంలో కురబలకు రాజకీయంగా ప్రాధాన్యత ఇవ్వాలని కురబసంఘం రాష్ట్ర అధ్యక్షులు, బిజెపి నాయకులు జబ్బుల శ్రీనివాసులు తెలిపారు. గురువారం విజయవాడలోని బిజెపి కార్యాలయంలో బిజెపి రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుపాటి పురందేశ్వరీని ఆయన అనుచరులతో కలసి కురబల సమస్యలపై విన్నవించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గుడికట్ల పూజారులకు, గొరవయ్యాలకు రూ.10వేలు గౌరవ వేతనం ఇవ్వాలని, తిరుమలలో కనకదాస్ భవన నిర్మాణానికి ఐదు ఎకరాల స్థలం కేటాయించాలని, చిత్తూరుజిల్లాలో కురబలను గుర్తించి రాజ్యసభ సీటు కేటాయించాలన్నారు. గొర్రెలకు, గొర్రెల కాపరులకు ఉచిత భీమా సౌకర్యం కల్పించాలన్నారు. తెలంగాణ ప్రభుత్వం తరహాలో గొర్రెల పెంపకానికి రుణసౌకర్యం కల్పించి సబ్సిడీ ఏర్పాటుచేయాలన్నారు. బిజెపిలో నామినేటెడ్ పదవుల కేటాయింపుల్లో కురబలకు ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి లింగమూర్తి, అధికార ప్రతినిధి విఠల్‌గౌడు, కార్పోరేషన్ డైరెక్టర్ క్రిష్ణంరెడ్డిపల్లె కాటమయ్య, కేశవ, యువత ఉపాధ్యక్షులు బండికాశీ, శివలు పాల్గొన్నారు.

# పగలు ఎండ...రాత్రి చలి

- పట్టణంలో వింత వాతావరణం - చలికి ముందస్తు జాగ్రత్తలు ముఖ్యం



మంచుతో కప్పబడిన జాతీయ రోడ్డు



మంచులో లైట్లు వేసుకొని ప్రయాణిస్తున్న ఆర్టీసి బస్సు

**మదనపల్లె, జనవరి 2 ప్రభాతవార్త :**
చలికాలంలో కమ్ముకొన్న పొగమంచు ఆహ్లాదం కలిగించినా ఎముకల కొరికే చలిలో ఎలాంటి జాగ్రత్తలు పాటించకుండ తిరిగితే అనారోగ్యానికి గురికాకతప్ప దు. అలాగే పగటి పూట ఉష్ణోగ్రత్తలు కూడా ఎక్కువగానే ఉంటున్నాయి. రాత్రిపూట జివ్వుమనే చలిగాలికి వణుకుతున్న ప్రజలు, పగటిపూట సుయ్యన్న తగిలే ఎండతో ఇబ్బందులు పడుతున్నారు. భిన్న వాతావరణంలో ఎక్కడ ఆరోగ్య ఇబ్బందులు వస్తాయోనని భయపడుతున్నారు. ఇప్పటికే జిల్లాను వణికిస్తున్న పలు రకాల వ్యాదులతో చలికాలాన్ని చూసి బెంబేలెత్తి పోతున్నారు. మూడునెలల పాటు కొనసాగే చలికాలంలో జాగ్రత్తలు పాటించాల్సిన అవసరం ఎంతైనా ఉంది. వానాకాలానికి మద్యలో చలికాలం ఉంటుంది. చలికాలంలో పగటి సమయం తక్కువగానూ రాత్రి సమయం ఎక్కువగానూ ఉంటుంది. తరువాత పగటి సమయం పెరుగుతూ చలితీవ్రత తగ్గి ఎండకాలంగా వస్తుంది. పదమటి మండలాల్లో గరిష్ట-కనిష్ట ఉష్ణోగ్రతలు అవకతవకలు జరుగుతున్నాయి. వీరిటి పరిశీలిస్తే పగలు ఎండగానూ, రాత్రి చలిగానూ అర్థమవుతోంది. గత కొన్ని రోజులుగా పరిశీలించి ఉష్ణోగ్రతలు రోజు రోజుకు పెరుగుతూ, తగ్గుతూ భిన్నవాతావరణం కనిపిస్తోంది. చలి అధికంగా ఉండడం, ఈ దురుగాలులు విజృంభిస్తుండడంతో జలుబు, దగ్గు ఉంటే వెంటనే వైద్యులను సంప్రదించాల్సిన అవసరం ఉంటుందని డాక్టర్లు పేర్కొంటున్నారు. అలాగే చలి కాలంలో అస్తమా ఉన్న వారు ఎక్కువ పరిశుభ్రత పాటిస్తే వీటినుంచి కొంత ఉపశమనం కలుగుతుందన్నారు. చలితీవ్రత నుంచి కాపాడుకోవడానికి ముందు జాగ్రత్తలే మంచి మందు అని ప్రభుత్వా డాక్టర్లు సూచనలు చేస్తున్నారు. జలుబు, దగ్గు ఉంటే వెంటనే డాక్టర్లను సంప్రదించాలని గర్భిణీలు ముందు జాగ్రత్తలు పాటించడంతో పాటు పిల్లలను చలిగాలికి దూరంగా ఉంచాలి. ఎటు చూసినా ఈ 3 నెలలు పగలు వేడిగానూ, రాత్రిపూట చలిగానూ ఉంటోంది.

# పాఠశాలల అభివృద్ధిలో విద్యా కమిటీల పాత్ర కీలకం

**పీలేరు జనవరి 02 ప్రభాతవార్త ః**
ప్రభుత్వ విద్యాసంస్థల అభివృద్ధిలో విద్యా కమిటీల పాత్ర కీలకమైందని పీలేరు మండల విద్యాశాఖ అధికారులు వై. లోకేశ్వర్ రెడ్డి, పద్మావతమ్మ తెలిపారు. గురువారం స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో మండల స్థాయిలో కొత్తగా ఏర్పడిన పాఠశాల యాజమాన్య కమిటీ చైర్మన్ లకు, పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు ఒకరోజు శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ శిక్షణ కార్యక్రమంలో పాఠశాల యాజమాన్య కమిటీలకు విధి విధానాలు, బాధ్యతల గురించి, విద్యాహక్కు చట్టం అమలు, సమకాలీన అంశాలు, పాఠశాలలోని సమకాలిన పాఠశాల అంశాలు, వాటి పరిష్కారాలు, సామాజిక తనిఖీలు, పాఠశాల అభివృద్ధి ప్రణాళికలు, ప్రజల భాగస్వామ్యం, పాఠశాల యాజమాన్య కమిటీలు పాఠశాలలో నిరంతరం అనుసంధానంగా ఉండి ప్రజల భాగస్వామ్యంతో పాఠశాల అభివృద్ధికి తోడ్పడాలని, తదితర అంశాలను ఈ శిక్షణలో నేర్చుకోవడం, తిరిగి సంబంధిత పాఠశాలలలో కమిటీ సభ్యులకు శిక్షణ ఇవ్వడం జరుగుతుందన్నారు. ఈ శిక్షణ తర్వాత వారు వారి పాఠశాలల్లో నూతనంగా ఎన్నిక కాబడిన ఎస్ఎంసి చైర్మన్లు, ప్రధానోపాధ్యాయులు అక్కడ సమావేశంలో వాళ్ళ తల్లిదండ్రులకు సమావేశంలో శిక్షణ అంశాలను అన్నిటిని చర్చించి పాఠశాలల ప్రగతికి తోడ్పడాలని తెలియచేయజేశారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ ఉన్నత



పాఠశాల ప్రధానోపాధ్యాయులు విజి నటరాజన్, ఆర్పీలుగా ఉపాధ్యాయులు ఓబుల్ రెడ్డి, సురేష్ కుమార్, అల్తాఫ్, నజీర్, ప్రభుత్వ ఉన్నత పాఠశాల కమీటీ చైర్మన్ శ్రీరాములు, లావణ్య, సిఆర్పీలు మురళీధర్ రాజు, నాగరాజ, అశోక్, మాధవి, మండలంలోని ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు, వివిధ పాఠశాలల కమిటీ చైర్మన్లు, కమీటీ సభ్యులు పాల్గొన్నారు.

## విద్యార్థి సమగ్రతకు సీఎంసీ కమిటీలే కీలకం



**చిట్వేలి, జనవరి 2,ప్రభాతవార్త:**
ప్రభుత్వాలు కల్పిస్తున్న వసతులతో ప్రతి విద్యార్థి సమగ్రతాభివృద్ధి సాధించే దిశగా పాఠశాల యాజమాన్య కమిటీ (ఎస్ఎంసి) లు పనిచేయాలని మండల విద్యాశాఖ అధికారులు కోదండ నాయుడు, ఈశ్వరయ్య లు అన్నారు. గురువారం స్థానిక ఉన్నత పాఠశాలలో మండల పరిధిలోని ప్రాథమిక, ఉన్నత పాఠశాల ఎస్ఎంసి సభ్యులకు, హెచ్ఎం లకు ఆర్పీలతో శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. వారు మాట్లాడుతూ మధ్యాహ్నం భోజనం, మనబడి మన భవిష్యత్తు, విద్యార్థి మిత్ర వంటి సంక్షేమ పథకాలను ప్రతి విద్యార్థికి అందించాలన్నారు. విద్యార్థుల నైపుణ్యతను పెంపొందించే దిశగా విద్యా బోధన కొనసాగాలని హెచ్ఎం లకు సూచించారు. ప్రభుత్వ మెనూ ప్రకారం భోజనం అందించాలన్నారు. పిల్లల శారీరక మానసిక ఆరోగ్యాన్ని పర్యవేక్షించి వారి ఉన్నతికి ఉపాధ్యాయులు, ఎస్ఎంసి కమిటీలు సమన్వయంతో కృషి చేయాలని ఆర్పీలు చెన్నకేశవరెడ్డి, నారాయణరెడ్డి, శ్రీహరి లు సూచించారు. అన్ని పాఠశాలల ప్రధానోపాధ్యాయులు సి ఆర్ పిలు చంద్ర, రాజేష్, సీఎంసీ సభ్యులు పాల్గొన్నారు.

## గడికోట హై లెవెల్ బ్రిడ్జి పరిశీలించిన క్వాలిటీ కంట్రోల్

పనులలో నాణ్యత లేకుంటే బిల్లులు కట్



**రాయచోటి జనవరి 2 ప్రభాతవార్త**
అన్నమయ్య జిల్లా లోని రాయచోటి గడికోట హై లెవెల్ బ్రిడ్జి 28 /810 ను, పరిశీలించిన క్వాలిటీ కంట్రోల్ సూపర్నెంట్ ఇంజనీర్ విజయ చంద్రారెడ్డి తో పాటు మరికొందరు గురువారం పరిశీలించారు. పనులలో నాణ్యత ఉండాలన్నారు గడికోట మాండవే మదిలో సుమారు 14 కోట్ల రూపాయలతో నిర్వహించే బ్రిడ్జి ఆ గ్రామ ప్రజలకు బాగా ఉపయోగకరమని అన్నారు. పనుల్లో నాణ్యత ఉండేలా చేయాలని చేయాలని వారికి వారికి సూచించినట్లు తెలిసింది. పనులు కూడా వేగవంతం చేయాలన్నారు. ఆయనతోపాటు పలువురు క్వాలిటీ కంట్రోల్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఆలయభూములు లీజులు చెల్లించాలి

**రామసముద్రం, జనవరి 2 ప్రభాతవార్త :**
మండలంలోని దేవాలయ భూములు లీజులను రైతులు సకాలంలో చెల్లించకపోతే చట్టపరమైన చర్యలు తప్పవని ఎండోమెంట్ అసిస్టెంట్ విశ్వనాథ్ హెచ్చరించారు. కాప్పల్లెలో గురువారం జరిగిన రెవెన్యూసదస్సులో ఆయన మాట్లాడుతూ మండలంలోని చంద్రశేఖర్‌స్వామి, వాలీశ్వర్‌స్వామి, జనార్ధన్‌స్వామి, బలసముద్రంన వాలీశ్వర్‌స్వామి తదితర ఆలయ భూములు లీజులు రైతులు చెల్లించకపోతే తిరిగి ఆలయ భూములు వేలం నిర్వహిస్తామన్నారు. ఈ సమావేశంలో ఎండోమెంట్ కమీషనర్ విశ్వనాథ్, ఈఓ రమణ,రైతులు పాల్గొన్నారు.




## మండల స్థాయి పాఠశాల యాజమాన్య కమిటీ ఒక్క రోజు శిక్షణ కార్యక్రమం



**కలికిరి, జనవరి 2, ప్రభాతవార్త:**
మండల విద్యాశాఖాధికారులు ఎస్.కరీముల్లా మరియు ఎం.నాగార్జున ఆధ్వర్యంలో పాఠశాలల యాజమాన్య కమిటీ సభ్యులు ఒక రోజు శిక్షణ కార్యక్రమం మండల వనరుల కేంద్రం కలికిరిలో జరిగింది. ఈ కార్యక్రమంలో మండలంలోని ప్రాథమిక, ప్రాథమికోన్నత మరియు ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులు మరియు పాఠశాల యాజమాన్య కమిటీ చైర్మన్లు పాల్గొన్నారు. ఈ శిక్షణ కార్యక్రమంలో పాఠశాల యాజమాన్య కమిటీ విధులు, బాధ్యతలు వారు పర్యవేక్షించాల్సిన అంశాలు, పాఠశాల అభివృద్ధిలో ప్రజల భాగస్వామ్యం మొదలైన అంశాలపై సభ్యులకు శిక్షణ ఇవ్వడం జరిగింది. ఈ శిక్షణ కార్యక్రమంలో ఆర్పీలుగా ఎస్.మురాద్‌షావలీ, ఖాదర్‌వల్లీ, శైలజ, జ్యోతి, శివశంకర్ వ్యవహరించారు. ఈ శిక్షణను జనవరి 3, 4 మరియు 6 తేదీల్లో పాఠశాల స్థాయిలో అదే విధంగా పాఠశాల యాజమాన్య కమిటీ సభ్యులకు శిక్షణను ఇవ్వవలసిందిగా ఎంఈవో తెలిపారు.

## హెల్మెట్‌పై అవగాహన కార్యక్రమం



**రామసముద్రం, జనవరి 2 ప్రభాతవార్త :**
మండలంలోని చెంబకూరు, కాప్పల్లె పంచాయితీల్లో హెల్మెట్ వాడకంపై వాహనదారులకు, ప్రజలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఎస్ఐ వెంకట సుబ్బయ్య వాహనదారులు వాహనం నడిపేటప్పుడు హెల్మెట్ ధరించి ప్రాణలను సురక్షంగా కాపాడుకోవాలని సూచించారు. మద్యం సేవించి, మొబైల్స్ మాట్లాడుతూ వాహనాలను నడపరాదన్నారు. ఈ సమావేశంలో ఎస్ఐ, ఏఎస్ఐ, సిబ్బంది పాల్గొన్నారు.

## ఉపాధ్యాయ సమస్యలపై ఎస్టీయూ కృషి

**రామసముద్రం, జనవరి 2 ప్రభాతవార్త :**
మండలంలోని ఉపాధ్యాయ సమస్యల పరిష్కారానికి ఎస్టీయూ ఎంతగానో కృషి చేస్తున్నట్లు ఆ సంఘ రాష్ట్ర ఉపాధ్యక్షులు కడియాల మురళి, మండల అధ్యక్షులు అయూబ్‌ఖాన్‌లు తెలిపారు. గురువారం మండలంలోని మోడల్‌స్కూల్ పాఠశాల ఆవరణంలనో ఎస్టీయూ క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉపాధ్యాయ సమస్యల పరిష్కారంతో పాటు సామాజిక సేవ కార్యక్రమాలను ఎస్టీయూ నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓలు, ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



## రేషన్ షాపులకు దరఖాస్తులు ఆహ్వానం

**చాపాడు, జనవరి 02, ప్రభాతవార్త:**
మండల వ్యాప్తంగా 17గ్రామాలలో ఖాళీగా ఉన్న రేషన్ షాపుల నిర్వహణ, డీలర్ల నియామకము కొరకు అర్హులైన అభ్యర్థుల నుండి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు తహసీల్దార్ రమాకుమారి తెలిపారు. ఇందులో ఆయా గ్రామాలలో రిజర్వేషన్ల వారీగా విశ్వనాథపురం ఎస్సీ, లక్ష్మీపేట ఓసి, కేతవరం బీసీ-ఏ మహిళలు, వీరభద్రపురం ఓసీ, సీతారామపురం ఎస్సీ, చాపాడు ఎస్టి మహిళ, మొరాయిపల్లి బీసీ-బీ మహిళ, ఓబులరెడ్డిపేట ఓసీ, పల్లవోలు బీసీ-డీ మహిళ, నాగులపల్లె బీసి-ఈ, ఖాదర్‌పల్లె బీసీ-ఏ, నక్కలదిన్నె ఈడబ్ల్యూఎస్, తిప్పిరెడ్డిపల్లె ఎస్సి మహిళ, రాజువారిపేట ఎస్టీ, వెదురూరు ఓసీ, రాజుపాళెం ఎస్సి, తప్పట ఓబాయపల్లె ఓసి మహిళలకు కేటాయించినట్లు ఆమె తెలిపారు. మండల నివాసి అయి, ఇంటర్మీడియట్ విద్యార్హత కలిగి 18సంవత్సరాల నుండి 40సంవత్సరాల లోపు వయసు కలిగి ఆసక్తి గల అభ్యర్థులు ఈనెల 8వ తేది సాయంత్రం 5గంటల లోపల తహసీల్దార్ కార్యాలయంలో ధరఖాస్తులు అందజేయవలెనని ఆమె ఒక ప్రకటనలో తెలిపారు.

## పాఠశాలల బలోపేతానికి కృషి చేయాలి

మండల విద్యాశాఖ అధికారి



**చాపాడు, జనవరి 02, ప్రభాతవార్త:**
పాఠశాలల బలోపేతానికి పాఠశాల విద్యాకమిటీతో పాటు, ప్రధానోపాధ్యాయులు కృషి చేయాలని మండల విద్యాశాఖ అధికారులు రవిశంకర్, వంశీకృష్ణలు తెలిపారు. గురువారం చాపాడు కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాల యందు ఒక్క రోజు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాలలో పర్యావరణ పరిరక్షణ, పారిశుద్ధ్యం, ఆరోగ్యం, మనబడి మన భవిష్యత్తు, డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజనం పథకం, బాలల హక్కుల పరిరక్షణ, లింగ వివక్ష వంటి అంశాలపై అవగాహణ కల్పించారు. ఈ శిక్షణ కార్యక్రమంలో రిసోర్స్ పర్సన్లు కృష్ణయ్య, రిజ్వాన్, రాజశేఖర్, కమిటీ సభ్యులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## రెవెన్యూ సదస్సులను వినియోగించుకోవాలి



**దువ్వూరు, జనవరి 02, ప్రభాతవార్త:**
భూ సమస్యల పరిష్కారం కోసం ఏర్పాటుచేసిన రెవెన్యూ సదస్సులను రైతులు వినియోగించుకోవాలని తహసీల్దార్ ఇక్బాల్ బాష అన్నారు. గురువారం మండల పరిధిలోని చల్లబసాయి పల్లె గ్రామంలో రెవెన్యూ సదస్సును నిర్వహించారు. ఈ సదస్సులో ఆయన మాట్లాడుతూ భూ వివాదాలు ఉన్నా లేక విస్తీర్ణం తక్కువ ఉన్న ఇతర ఏవైనా సమస్య ఉంటే వాటికి సంబంధించి ధరఖాస్తు అందజేయాలన్నారు. ఈ సదస్సులో ప్రజల నుండి 3ధరఖాస్తులు వచ్చాయని వాటిని పరిశీలించి పరిష్కరిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటి తహసీల్దార్ కరీముల్లా, ఆర్ఐ జాన్సన్, సర్వేయర్ పద్మావతి పాల్గొన్నారు.

## జాతీయ యోగాసన పోటీలలో ఉపాధ్యాయురాలు ప్రతిభ



**సంబేపల్లి జనవరి 2 తర్వాత వార్త..**
జాతీయ యోగాసన పోటీలలో ప్రతిభ కనపరిచిన విజయలక్ష్మిని గురువారం ఉదయం మండల కేంద్రంలోని సంబేపల్లి హైస్కూల్ నందు కాంప్లెక్స్ ఉపాధ్యాయులు ఘనంగా సన్మానించారు. జార్ఖండ్ ప్రభుత్వం ఆధ్వర్యంలో డిసెంబర్ 26 నుండి 31 వరకు 6 రోజులపాటు 43వ జాతీయ యోగాసన పోటీలను నిర్వహించడం జరిగింది. అన్ని రాష్ట్రాల నుండి యోగ గురువులు పాల్గొన్న ఈ పోటీలలో ఉపాధ్యాయిని విజయలక్ష్మి అద్భుతమైన ప్రతిభ కనబరిచి ద్వితీయ స్థానాన్ని కైవసం చేసుకున్నారు. ప్రస్తుతం సంబేపల్లి మండలం గొల్లపల్లి ప్రాథమిక పాఠశాలలో ఈమె సెకండరీ గ్రేడ్ ఉపాధ్యాయురాలుగా పనిచేస్తున్నారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి శ్రీనివాసులు, ప్రధానోపాధ్యాయులు మడితాటి నరసింహారెడ్డి, కేజీబీవీ ప్రిన్సిపాల్ పద్మావతి, ఉపాధ్యాయులు ప్రభాకర్ రెడ్డి, చంద్రశేఖర్, సుభాషిణి, జగదీశ్వరమ్మ తదితరులు పాల్గొన్నారు.

## రెవెన్యూ సదస్సుల ముఖ్య ధ్యేయం సమస్యల పరిష్కారం

**కలికిరి, జనవరి 2, ప్రభాతవార్త:**



మండలంలోని గ్రామాల్లో రెవెన్యూ సమస్యలను తెలుసుకొని అక్కడికక్కడే రైతులు, ప్రజల నుంచి అర్జీలు స్వీకరించి వాటిని పరిష్కరించేందుకే ప్రభుత్వం రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తున్నట్లు కలికిరి మండల తహసీల్దార్ మహేశ్వరీభాయ్ అన్నారు. గురువారం పత్తేగడ పంచాయతీ కొర్లకుంట గ్రామంలో తహసీల్దార్ ఆధ్వర్యంలో రెవెన్యూ సదస్సు జరిగింది. ఈ సందర్భంగా ప్రజల, రైతుల నుంచి 26 అర్జీలు వచ్చాయన్నారు. కొన్ని రెవెన్యూ సమస్యలు అక్కడికక్కడే పరిష్కరించి తహసీల్దార్, ప్రత్యేక ఆహ్వానితులు సహదేవరెడ్డిలు రైతులకు సర్టిఫికెట్లు పంపిణీ చేశారు. సర్వేయర్ రెడ్డప్ప, కలికిరి మండలం నోడల్ అధికారి జయప్రకాష్, వీఆర్ఓ రెడ్డిరాణి, పత్తేగడ పంచాయతీ ఎంపీటీసీ కృష్ణయ్య, పలువురు పాల్గొన్నారు.

## అభివృద్ధి పనుల్లో నాణ్యత పాటించాలి

**కలికిరి, జనవరి 2, ప్రభాతవార్త:**



మండలంలో ప్రభుత్వం నుంచి మంజూరై పంచాయతీల్లో జరుగుతున్న అభివృద్ధి పనుల్లో నాణ్యత పాటించాలని అన్నమయ్య జిల్లా జూనియర్ క్వాలిటీ కంట్రోల్ అధికారి ఉమామహేశ్వరరావు అధికారులకు సూచించారు. గురువారం మండలంలోని మర్రికుంటపల్లె, పారపట్ల, పత్తేగడ గ్రామ పంచాయతీల్లో జరుగుతున్న సిమెంటు రోడ్లు, గోకుల షెడ్ల నిర్మాణ పనులను క్వాలిటీ కంట్రోల్ అధికారి పరిశీలించారు. ఈ సందర్భంగా పనుల నాణ్యతపై ఆరా తీశారు. అధికారులు పనులను పర్యవేక్షిస్తూ లబ్ధిదారులకు కాంట్రాక్టర్లకు పనుల నాణ్యతపై అవగాహన కల్పించి పనుల్లో నాణ్యత కల్పించేలా చూసుకోవాల్సిన బాధ్యత అధికారులపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధి హామీ పథకం టీఏలు మనోహర్, రవీంద్ర, పంచాయతీరాజ్ ఇన్‌ఛార్జి ఏఈ అబీద్, ఇంజినీరింగ్ అసిస్టెంట్లు, ఫీల్డ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

## పిల్లల మేధోశక్తి కొరకు పుస్తకాలు పంపిణీ

- ఐసీడీఎస్ సూపర్ వైజర్ శ్రీవిద్య



**సిద్దవటం, జనవరి 2, ప్రభాతవార్త:**
మండలంలోని మాధవరం-1 పంచాయతీ బంగారుపేట అంగన్‌వాడీ కేంద్రంలో భాకరాపేట సెక్టార్ అంగన్‌వాడీ కార్యకర్తలకు గురువారం ప్రీస్కూల్ విద్యార్థులకు అందించే పీపీ-1 పీపీ-2 పుస్తకాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఐసీడీఎస్ సూపర్‌వైజర్ శ్రీవిద్య మాట్లాడుతూ కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా పిల్లల్లో మేధాశక్తి సృజనాత్మకత పెంపుదల కోసం ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు పుస్తకాలను పంపిణీ చేశామన్నారు. అంగన్‌వాడీ కేంద్రంలో ప్రతి నెలా 5వ తేదీ ఈసీసీఈడే నిర్వహించి పిల్లల తల్లిదండ్రులకు పిపి-1, పీపీ-2 పుస్తకాలపై అవగాహన కల్పిస్తామన్నారు. ప్రీస్కూల్ పిల్లల నమోదుకు పిల్లల తల్లిదండ్రులు సహకరించాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## మేజర్ పంచాయతీ అభివృద్ధికి సహకరించండి



**పీలేరు జనవరి 02 ప్రభాతవార్త ః**
పీలేరు మేజర్ గ్రామ పంచాయతీ అభివృద్ధికి సహకరించాలని సర్పంచ్ డాక్టర్ హబీబ్ బాషా అన్నారు. గురువారం స్థానిక గ్రామ పంచాయతీ కార్యాలయంలో పంచాయతీ సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల నుంచి పలు ఫిర్యాదులు అందుతున్నాయని. పారిశుద్ధం. తాగునీరుపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. వారవునంతను ప్రతి సోమవారం శుభ్రం చేయాలన్నారు. దోమల నివారణకు ఫాగింగ్ నిర్వహించాలని, వీధి లైట్ల సమస్య పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఈవో గురుమోహన్. వార్డుమెంబర్లు శ్రీనాథరెడ్డి. విక్టరీ వెంకటరమణారెడ్డి, ఉదయకుమార్, కాలేషా, సాంబశివారెడ్డి, రమణ, సదిన్, అబిద్ పాల్గొన్నారు.

## సిమెంటు రోడ్లతో మెరుగైన సౌకర్యం



**రాజుపాళెం, జనవరి02, ప్రభాతవార్త.**
మండల పరిధిలోని అన్నిగ్రామ పంచాయితీలలో జరుగుతున్నటువంటి రోడ్ల నిర్మాణం పనులతో గ్రామాలలోప్రజలకు మెరుగైన సౌకర్యం కల్గుతుందని ఎంపిడిఓ వెంకటరమణారెడ్డి తెలుపుతూ రోడ్ల నిర్మాణం పనులు నాణ్యతగా జరుగుతున్నట్లు సంబంధిత అధికారుల పర్యవేక్షణ పనులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మండల పరిధిలోని కొట్టాల గ్రామంలో జరుగుతున్నటువంటి సిమెంటు రోడ్ల నిర్మాణం పనులను ఎంపిడిఓ రమణారెడ్డితో పాటు ఇఓపిఆర్‌డి షాకీర్‌అలీఖాన్, ఇంచార్జ్ పిఆర్ ఏఇ నరేష్‌లు కలిసి గురువారం నాణ్యతాప్రమాణాలను పరిశీలించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల వ్యాప్తంగా రూ.4కోట్ల 20లక్షల నిధులతో ఒక కంకరరోడ్డు,మూడు తారురోడ్లు,25 సిమెంటు రోడ్లతో 29 పనులు మంజూరుకాగా 21 పనులు పూర్తి అయినట్లు, మిగిలిన నాలుగు పనులు జరుగుతున్నాయని తెలిపారు. ఈపనులు అన్నీ వేగం గా పూర్తి అవుతున్నట్లు తెలిపారు. ఈపనులు పూర్తి అయితే గ్రామాలలో ప్రజలకు మంచి సౌకర్యవంతంగా ఉంటాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం నాయకులు జగన్‌మోహన్‌రెడ్డి, శివారెడ్డి, టంగుటూరు బాష,లు పాల్గొని అన్నిగ్రామాలలో తెలుగుదేశం పాలనలో శరవేగంగా పలుఅభివృద్ధి కార్యక్రమాలు జరుగుతున్నట్లు తెలిపారు.

## పాఠశాలల అభివృద్ధికి కృషి చేయండి



**గాలివీడు, జనవరి 2(ప్రభాతవార్త):**
ఎస్ఎంసీ సభ్యులు పాఠశాల ప్రధానోపాధ్యాయులు అందరూ కలిసికట్టుగా ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి కృషి చేయాలని మండల విద్యాశాఖ అధికారులు పిల్లి నాగరాజు, శ్రీనివాసులు పేర్కొన్నారు. గురువారం స్థానిక బాలికల ఉన్నత పాఠశాలలో పాఠశాల యాజమాన్య కమిటీ సభ్యులకు, ప్రధానోపాధ్యాయులకు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంఈఓలు మాట్లాడుతూ క్షేత్రస్థాయిలో పాఠశాలలను బలోపేతం చేయాలని పేర్కొన్నారు. విద్యార్థులు డ్రాపౌట్ లేకుండా చూడాలని విద్యాహక్కు చట్టం ద్వారా ప్రతి విద్యార్థి పాఠశాలలో ఉండేట్లు చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్‌పీలు శ్రీనివాసులు, రవికుమార్, ప్రధానోపాధ్యాయులు దుర్గేశ్వరరాజు, వెంకట్రామిరెడ్డి, మొహిద్దీన్‌బాషా, శ్రీనివాసులు, ఉపేంద్ర తదితరులు పాల్గొన్నారు.

## కడప ఏసిటిఓ కృష్ణమోహన్ రెడ్డి మృతి

**రాజంపేట అర్బన్, జనవరి 2 ప్రభాతవార్త**



కమర్షియల్ ట్యాక్స్ శాఖలో కడప సర్కిల్ 2 లో ఏసిటీవోగా పనిచేస్తున్న ముక్కాకృష్ణమోహన్ రెడ్డి(50) అనారోగ్యంతో గురువారం మృతి చెందారు. వారం రోజుల క్రితం జ్వరంతో తిరుపతి ఆసుపత్రికి కృష్ణమోహన్ వెళ్లారు. అక్కడ మరొక అనారోగ్య సమస్య బయటపడడంతో హైదరాబాద్ కు మెరుగైన చికిత్స కోసం వెళ్లారు. చికిత్స పొందుతూ పరిస్థితి విషమించడంతో కన్నుమూసినట్లు కమర్షియల్ టాక్స్ వర్గాల ద్వారా తెలిసింది.గతంలో హృద్యోగ సమస్యతో కృష్ణమోహన్ రెడ్డికి స్టంట్ కూడా వేసి ఉన్నారు. కృష్ణమోహన్ రెడ్డి కడప అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్, టిడిపి సీనియర్ నేత ముక్కారూపానంద రెడ్డి అన్న కుమారుడే. కృష్ణమోహన్ రెడ్డి మృతి పట్ల కడప కమర్షియల్ ట్యాక్స్ విభాగం అధికారులు వేరువేరు ప్రకటనలలో సంతాపం వ్యక్తం చేశారు. కృష్ణమోహన్ రెడ్డి గతంలో రాజంపేటలో కూడా పని చేశారు. ఎన్జీవో సంఘం కోశాధికారిగా ఇక్కడ పనిచేశారు. కృష్ణమోహన్ రెడ్డి మృతి పట్ల తాలూకా ఎన్ జి ఓ సంఘం అధ్యక్షుడు ఎస్ వి రమణ, అసోసియేట్ ప్రెసిడెంట్ ఓవి శివారెడ్డి ఒక ప్రకటనలో సంతాపం వ్యక్తం చేశారు.